ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 30, నవంబర్ 2024 16 పేజీలు





## ప్రత్యేక ప్రాధాన్యతతో సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

16వ పేజీలో...

# అర్ధాకలితో.. అవస్థలు



## విద్యార్థులు అందని అల్పాహారం



2వ పేజీలో...

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధనపై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించారు. గత సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం ఫలితాలలో ముందువరుసలో ఉండాలని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం నవంబర్ 4 నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ఈసారి ఒక నెల ముందుగానే తరగతులను ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు సాయంత్రం 4.15 గంటల నుండి 5.15 గంటల వరకు రోజు రెండు గంటలు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత సాయంత్రం ప్రత్యేక తరగతులకు అల్పాహారము అందించడం లేదు. దీంతో విద్యార్థులు అర్ధాకలితో నిరసించి పోతున్నారు. ఆకలితోనే క్లాసులు వినాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు
- దాతలు ముందుకు రావాలంటున్న అధికారులు
- మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులు
- ఇంటర్నల్ మార్కుల ఎత్తివేతతో ఫలితాలపై మరింత ఫోకస్

ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ శాతం మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు సాయంత్రం వరకు ఉంటున్నారు. మధ్యాహ్న భోజనం పెడుతున్నప్పటికీ ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా అల్పాహారం అందిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. విద్యార్థులంతా ప్రత్యేకతలకు హాజరవుతున్నారు. ఉన్నత పాఠశాలలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులు వచ్చి వెళ్తుంటారు. దాతలు ముందుకు వస్తే అల్పాహారము అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. దాతలను ముందుకు రావాలని కోరుతున్నారు. పేద విద్యార్థులకు అల్పాహారం అందిస్తే పుణ్యం వస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేసేలా ఉత్తర్వులు జారీ చేసింది.



2వ పేజీలో...

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానాలు అమలు చేయాలి

-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ తరగతుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం నగరంలో రెండు రోజులపాటు సుందరయ్య భవనంలో జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశానికి హాజరైన తమ్మినేని మాట్లాడుతూ పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివశిస్తున్నారని, అలాంటి వారి మీద పోలీసులు కేసులు బనాయించటం సిగ్గుచేటన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కోటి మందికిపైగా వున్న కార్మికులు అనేక పరిశ్రమల్లో పనిచేస్తున్నారని, వీరికి 2012 సంవత్సరం నుండి కనీస వేతనాలు సవరించడం లేదని కాంగ్రెస్ అధికారంలోకి

# త్యాగాల గని .. పోరాటాల ముద్దుబిడ్డ

**ఖమ్మం నవంబర్ 29, ప్రభాత వార్త :** త్యాగాలకు చిరునామాగా, పోరాటాలకు బాసటగా ఉద్యమ పదాన చిరస్థాయిగా నిలిచిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అజరామరుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా ఉన్నంత కాలం పోరాడే వారి ప్రతి గుండెల్లోనూ పోటు ప్రసాద్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన తెలిపారు. బుధవారం మరణించిన పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది.

- పోటు ప్రసాద్ అజరామరుడు
- అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదం
- ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన చైతన్య స్ఫూర్తి
- ఇబ్బందులకు ఎదురెళ్లిన దిశాలి
- ఆశయం, ఆచరణ, మూర్తిభవించిన ఘనుడు
- పోటు ప్రసాద్ సంతాప సభలో వక్తలు
- విలపించిన అజయ్, పాకాలపాటి, సహ వక్తలు



8వ పేజీలో...



5వ పేజీలో...

## అత్యంత పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి

కలెక్టర్ జితేష్ వి. పాటిల్

## తెలంగాణ ఉద్యమ చరిత్రను నేటి తరానికి వివరించేందుకే "దీక్షా దివస్"నిర్వహిస్తున్నాం

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

6లో...

## ఐటీసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీసీ ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య గల వయస్సు ఉండి ఎస్ఎస్‌సీ ,ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు తమ విద్యార్హతలతో పాటు ధృవపత్రాలు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకుని సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించిన సివిల్‌సప్లై అధికారులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా సివిల్‌సప్లై అధికారిణి రుక్మిణి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు వినియోగించిన బియ్యం, మిగిలిన స్టాక్‌ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు వినియోగిస్తున్న భోజన శాల, మంచినీటి సరఫరాను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావుకు సూచించారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రత్నకుమారి, స్టాఫ్ సెక్రటరి చిలకమద్ది శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కేజియ, ఉపాధ్యాయుడు విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దీపకము వర్క్‌బుక్స్ అందజేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా విద్యార్థులకు రూపొందించిన ఉద్దీపకము వర్క్‌బుక్స్‌లను విద్యార్థులకు అందజేశారు. దుమ్ముగూడెం మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య చేతులమీదుగా 3,4,5వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఉద్దీపకము పుస్తకాలను పర్ణశాల పంచాయతీ పరిధిలోని జీపీఎస్ ముసలిమడుగు పాఠశాలలో అందించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల ఇంచార్జ్ హెచ్.ఎం ఏ.జే.ప్రభాకర్, పాఠశాల హెచ్.ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



ఐటీసీ పీఎస్పీడీలోని బి.ఆర్.టి.యు యూనియన్ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం కూనవరం రోడ్డులో గల సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ...తన పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఈ వృద్ధాశ్రమంకు తన వంతు సహకారం అందచేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షేక్ అజీమ్, వెంకటేశ్వర్లు, గోపి బాలిరెడ్డి, గోపాల్, సతీష్, పోటు నరసింహారావు, రాజశేఖర్ రెడ్డి, కొండారెడ్డి, వేణు, దుర్గేష్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బందును జయప్రదం చేయండి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*




'ఖిభారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని పట్టణ నాయకుడు కొప్పుల రవీందర్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ .. రాష్ట్రంలో వరుసగా పుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. పాఠశాల సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయిన, రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయని, నాణ్యత లేని భోజనం వల్ల ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు రోజురోజుకీ పిట్టల్ల రాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళు ఉండి కూడా చూడలేనట్లుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి విద్యాశాఖమంత్రి లేకుండానే ఒక్క సంవత్సరం గడిచిపోతుందని, ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయిందని, అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని తెలియజేశారు. తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు,గురుకులాలు, కెజిబివిలపై రివ్యూ చేసి , సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కావున పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలన్నీ స్వచ్ఛందంగా బందును జయప్రదం చేయాలని కోరారు.

## కన్నులవిందుగా వీరభద్రుని వార్షిక కళ్యాణం

### -స్వామి వారి సేవలో హాజరైన భక్త జన సందోహం

*చర్ల, ప్రభాతవార్త :*

నాలుగు శతాబ్దాల ఘన చరిత్రకు నిలయంగా.. సరిహద్దు రాష్ట్రాల భక్తులకు కొలిచిన బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ వార్షిక కల్యాణోత్సవం వేడుకగా జరిగింది. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఆలయ వార్షిక కల్యాణం, భారీ అన్న ప్రసాద కార్యక్రమాలకు భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు యలమందల శ్రవణ్ కుమార్, యలమందల భానుప్రకాశ్‌లు భద్రకాళీ, వీరభద్రస్వామి వార్ల కల్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, భక్త జనకోటి సహకారంతో మద్ది రామయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు, వంశస్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కళ్యాణమూర్తుల గ్రామోత్సవం నిర్వహించి, రాత్రి వేళ పాగోళ్లు, నారసాల సంబురం నిర్వహించారు. అబ్బురపరిచేలా సాగిన నారసాల సంబురంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమందల ప్రతాప్, వీరభద్రస్వామి, గ్రామస్తులు మద్ది భాస్కర్ రెడ్డి, మద్ది సత్యనారాయణ రెడ్డి, కంద్రపు వెంకటరెడ్డి, పొన్నపు సత్యనారాయణ రెడ్డి, యలమందల జగదీష్, చింతల రాంబాబు, బండి బాబి, చింతల వెంకటేశ్వర్లు, బోరా పెద్దిరెడ్డి, పొన్నపు సంతోష్‌రెడ్డి, పాగా కి షోర్ సహా పలువురు పాల్గొన్నారు.

## మండలంలో ఆకస్మికంగా పర్యటించిన డీఈవో

*చర్ల, ప్రభాతవార్త :*

జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి చర్ల మండలంలో శుక్రవారం ఆకస్మిక పర్యటన చేశారు. ముందుగా చర్ల కేజీబీవీ పాఠశాల హాస్టల్‌ను పూర్తి స్థాయిలో తనిఖీ చేశారు. వంటశాల స్టోర్ రూమ్ కుకింగ్ ప్రాసెస్ ను సమగ్రంగా పరిశీలన చేసి తగు సూచనలు చేశారు. అనంతరం రాజనగర్ క్రాంతి పురం గ్రామంలో బడి ఈడు పిల్లలను కలిసి గ్రామస్తులు నుండి పాఠశాల ఆవశ్యకతను అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరిస్తానని వారికి తెలియజేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సుబ్బంపేట ను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.

## అర్ధాకలితో నిరసిస్తున్న విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి..)

కొన్ని పాఠశాలల్లో అమలు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేయడం లేదు. ఇది ఇలా ఉండగా గత విద్యా సంవత్సరం వరకు పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ మార్కు లు ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్నల్ మార్కులను తీసివేస్తున్నట్లు ప్రభుత్వ ము ఉత్తర్వులు జారీ చేసింది. 20 మార్పులు ఒక్కొక్క సబ్జెక్టుకు ఇంటర్నల్ కింద ఇచ్చేవారు. 80 మార్కులు ప్రశ్నాపత్రము ఉండేది. ఇంటర్న ల్ మార్కులలో పారదర్శకత లోపించిందని ఉద్దేశంతో ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వము వంద మార్కులకు ప్రశ్నలు ఇచ్చి పరీక్షలు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి ఒక్కొక్క సబ్జెక్టు పేపర్ 100 మార్కులకు ఉంటుంది. ప్రతి సబ్జెక్టులో ఇప్పటివరకు 20 ఇంటర్నల్ మార్కులు ఉండేవి. నాలుగు ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల ఆధారంగా ఈ మార్కులను వేసేవారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా మార్కులు వేసుకుంటున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వము ఇంటర్నల్ మార్కులకు స్వస్తి చెప్పింది. 24 పేజీలతో బుక్లెట్ ను విద్యార్థులకు పరీక్షల సమయంలో అందజేయను న్నారు. వంద మార్కులకు ప్రశ్నాపత్రం ఇస్తున్న నేపథ్యంలో 24 పేజీల బుక్ లెట్ అందజేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఇంటర్నల్ మార్కుల తొలగింపును అధిక శాతం మంది మేధావులు, విద్యావంతులు ఆహ్వానిస్తున్నారు. ఇంటర్నల్ మార్కులు ఇస్తున్న నేపద్యంలో విద్యార్థులు చదువు పట్ల అంత శ్రద్ధ చూపటం లేదు. 20 ఇంటర్నల్ మార్కులకు 18, 19 మార్కులు ఉపాధ్యాయులు వేసి పంపుతున్నారు. ఇక 80 మార్కులకు మరో 18 మార్కులు తెచ్చుకుంటే ఒక్కొక్క సబ్జెక్టులో ఉత్తీర్ణులు అవుతున్నారు. ప్రస్తుతము ఇంటర్నల్ మార్కుల ఎత్తివేతతో విద్యార్థులు మరింత కష్టపడి చదవాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు కూడా శ్రమించాల్సి ఉంది. ఉత్తీర్ణులు కావాలంటే సిలబస్ పై పూర్తి అవగాహన ఉండాలి. ఈ నేపద్యంలో ప్రత్యేక తరగతులను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రధానోపా ధ్యాయులు, అధికారులు చర్యలు తీసుకుంటు న్నారు. లేని పక్షంలో ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం ఉంది.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చిన తర్వాత 2024 జనవరిలో కనీస వేతనాల సవరణ కోసం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేశారని ఆ ప్రకారం పెరుగుతున్న అవసరాల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచలేదని విమర్శించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో 60 కేంద్రాల్లో సుమారు లక్ష మందికిపైగా ప్రజలు ప్రభుత్వ భూముల్లో గత 3 సం.లుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని కొన్నిచోట్ల అధికారులు ఈ గుడిసెలను ధ్వంసం చేశారని అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవటానికి 5లక్షలు ఇవ్వాలని తమ్మినేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్ధానాల అమలులో భాగంగా ఉపాధిహామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింపజేయాలని రైతు భరోసాను తక్షణమే రైతులందరికీ అమలు చేయాలని కోరారు. గ్రామ పంచాయితీ కార్మికులకు బకాయిపడిన వేతనాలు చెల్లించాలని ఇందుకు ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించాలని కోరారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో డిఎపి ధరలు విపరీతంగా పెరగటంతో అన్నదాతలపై భారాలు భారీగా పడనున్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే తగ్గించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ వాగ్ధానం మేరకు పత్తి, మొక్కజొన్నలకు కనీస మద్ధతు ధర వర్తింపజేయాలని దొడ్డు బియ్యానికి రూ.500ల బోనస్ వర్తింపజేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేసింది. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఆలస్యం చేయడం వల్ల కొంతమంది సీనియర్ జర్నలిస్టులకు నష్టం జరుగుతుందని ఇప్పుడు ప్రభుత్వం అంగీకరించిన వాటితోపాటు అదే సీనియార్టీ వున్న ఇతర జర్నలిస్టులకు కూడా వారు ఏ సొసైటీలో వున్నప్పటికీ, ఆయా సొసైటీల ద్వారా ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. డిసెంబర్ నెలలో పార్టీ జిల్లా డివిజన్ మహాసభలు జరుగుతున్నాయని డిసెంబర్ 8న ఖమ్మం, మధిర డివిజన్లు, డిసెంబర్ 11న వైరా డివిజన్, 12న పాలేరు డివిజన్ల మహాసభలు డిసెంబర్ 18, 19న సత్తుపల్లిలో జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వీటిని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, చింతలచెర్వు కోటేశ్వరరావు, బొంతు రాంబాబు, వై.విక్రం లతో పాటు జిల్లా కమిటి సభ్యులు హాజరైనారు.

# అయ్యప్ప స్వామి విగ్రహానికి నల్లమోతు బ్రదర్స్ వితరణ



**కామేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాజీ పంచాయితీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నర్సయ్యలను అయ్యప్ప స్వాములు పుల్లయ్య, పిప్పల శ్రీను గురుస్వామి, కృష్ణ తదితరులు శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి రూ.10వేలను వితరణగా అందజేశారు. తొలుత అయ్యప్పకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅయ్యప్ప గురుస్వాములు, అయ్యప్ప దీక్షపరులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతు పండుగ మహాసభ లైవ్ ప్రోగ్రాం

**కామేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:**



సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రైతు పండుగ మహాసభ లైవ్ ప్రోగ్రాంను కామేపల్లి రైతు వేదికలో శనివారం మధ్యాహ్నం 2గంటలకు రైతులు వీక్షించవచ్చునని మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు పండుగ మహాసభ లైవ్ ప్రోగ్రాంను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ మేరకు ప్రచారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు బి.జగదీష్, దీపక్‌రెడ్డి, రవికుమార్, బి.శ్రీకన్య, జి.ఉష, పి.వేదిత తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్‌కు తరలిన నాయకులు



**పాల్వంచ టౌన్, నవంబర్ 29 - ప్రభాతవార్త:**
పాత పాల్వంచ బీఆర్ పార్టీ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో, వనమా నాయకత్వంలో కొత్తగూడెం దీక్షా దివాస్ ప్రాంగణానికి బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగుల శ్రీను, తంబళ్ల నాగ సత్యం, కంచర్ల రామారావు, కాకటి సంపత్, బండ్ల పవన్, కంచర్ల పవన్, మురిపటి వంశీ, పునుగుపాటి సాయి కిరణ్, గుడిసందులా గణేష, నిమ్మల ధనుష్, ధర్మరాజుల రఘువరన్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడా సామాగ్రి పంపిణీ

**పాల్వంచ టౌన్, నవంబర్ 29 - ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆప్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ రేపాల మదన్ మోహన్ అధ్యక్షతన పాల్వంచలో గల ఆశ్రమ పాఠశాలకు ఆట వస్తువులు పంపిణి కార్యక్రమం జరిగినది, ఈ సందర్భంగా అయన లయన్స్ క్లబ్ సేవలను విద్యార్థులకు వివరించారు, ముఖ్య అతిథిగా సీనియర్ లయన్ సభ్యులు ఏడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు పోట్రు సతీష్, క్లబ్ కార్యదర్శి మాడిశెట్టి రాజమనోహర్, గ్లోబల్ సర్వీస్ కన్వీనర్ ఆరుద్ర సత్యనారాయణ , క్లబ్ సభ్యులు కత్తి శ్రీనివాస్, దస్తగిరి, జవహర్ రెడ్డి, హెడ్మాస్టర్ భద్రు మరియు స్కూలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్నా ప్రభుత్వానికి పట్టదా..??

## నేడు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు



**కూసుమంచి, నవంబర్ 29 (ప్రభాతవార్త) :**
విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ ఖమ్మంజిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలకేంద్రంలో ఎస్ఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గతనెల రోజులనుంచి ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా తెలంగాణలో ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని దుయ్యబట్టారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకకుండా దొడ్డుబియ్యంతో నాశిరకం కూరగాయలతో భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల, సంక్షేమ హాస్టళ్లు, జిల్లాపరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యంగా లేనికారణంగా విద్యార్థులు ఫుడ్‌పాయిజనింగ్‌తో అస్వస్థతకు గురవుతున్నారని ఈ వరుస ఘటనలకు సీఎం బాధ్యత వహించాలని అన్నారు. ఈ వరుస ఘటనలను నిరసిస్తూ నవంబర్ 30న (నేడు) రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పాఠశాలల యాజమాన్యాలకు పిలుపునిచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్, విద్యార్థులు నాగేశ్వరరావు, నవదీప్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పూనెం రమేష్ అరెస్ట్ అక్రమం

**కూసుమంచి, నవంబర్ 29 (ప్రభాతవార్త) :**



కామ్రెడ్ పూనెం రమేష్ అరెస్ట్ అక్రమం అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుమంచి సబ్‌డివిజన్ కమిటీ నాయకుడు ఐ వెంకన్న అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలకేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ కామ్రెడ్ పూనెం రమేష్‌ను ఈనెల 28న ఇల్లందు మండలం ఎల్లాపురం సమీపంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని, పేదల పక్షాన పోరాడేది నక్సలైట్లే అని చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ రోజు ఉద్యమనాయకులను ఇలా అక్రమంగా అరెస్ట్ చేయించడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే రమేష్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ నాయకుడు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడని, ఆయనకు ఏలాంటి హాని తలపెట్టినా ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. భేషరతుగా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతంగి రామస్వామి, చెరుకుపల్లి వీరయ్య, ఐఎఫ్‌టీయూ కార్మిక వర్గంనుంచి గోపె రవి, కనకం గోపాల్, కందుకూరి నాగన్న, గోపె అనీల్, సేవ వెంకటేశ్వర్లు, గోపె సత్యం, రమేష్, ఉపేందర్, లింగనాయక్, నరేష్ పాల్గొన్నారు.

# వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి : ఏవో

**కూసుమంచి, నవంబర్ 29 (ప్రభాతవార్త) :**



వరి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగువాణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఈశ్వరమాదారం రెవెన్యూ పరిధి మద్దివారిగూడెం గ్రామంలో గుగులోత్ రవీందర్‌నాయక్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్, బాణోత్ నందా క్షేత్రంలో నేరుగా వరి వెదజల్లే పద్ధతిని సందర్శించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాసంగిలో యాజమాన్య పద్ధతులు పాటించి అధిక లాభాలు పొందాలని సూచించారు. నేరుగా విత్తనాలు విత్తే పద్ధతి, డ్రం సీడర్, సీడ్ కంఫర్టీ డ్రిల్ పద్దతులనఉ అవలంభించడం శ్రేయస్కరమని తెలిపారు. ఈ పద్ధతుల వల్ల విత్తనాల ఖర్చు, కూలీలపై పెట్టే ఖర్చు, సుమారుగా ఎకరానికి రూ.7నుంచి 8వేల వరకు తగ్గుతుందని తెలిపారు. అంతేకాకకుండా నాటు పెట్టే పని లేనికారణంగా పదిపదిహేను రోజుల ముందే పంట చేతికొచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున రైతులందరూ సులువైన పద్ధతులు పాటించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఆన్‌లైన్ ప్రక్రియను తనిఖీ చేసిన ఆర్డిఓ



**తల్లాడ, నవంబర్ 29, ప్రభాతవార్త**
గత వారం రోజుల నుండి సామాజిక, ఆర్థిక కుల గణన సర్వే మండల పరిషత్, తహాశీల్దార్ కార్యాలయంలో జరుగుతుండగా శుక్రవారం కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్ పరిశీలించారు. శుక్రవారం తహాశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవితో కలిసి ఆన్‌లైన్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సర్వేను ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా తీసుకుందని, ఎలాంటి దోషాలు లేకుండా ఆపరేటర్లు ఆన్‌లైన్ ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, ఎఎస్ఓ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ములకలపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటిచారు. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ముత్యాలంపాడు గ్రామ పంచాయతీని ఇందిరమ్మ ఇళ్ళ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందన్నారు. సర్వే ప్రక్రియ డేటా ఎంట్రీలను పరిశీలించారు. అదే విధంగా మండలంలో నెలకొన్న సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తహాశీల్దార్, ఎంపిడిఓలను పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. అధికారులు తమ పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలన చేయాలన్నారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి హాస్పిటల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా కమలాపురం ఎస్టీ హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు వేడినీళ్ళు కోసం సోలార్ హీటర్‌లను ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జి పుల్లారావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, పిఆర్ ఇఇ శ్రీనివాసరావు, ఎంపిఓ లక్ష్మయ్య, ఆర్ భద్రు నాయక్, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ సభను విజయవంతం చేయండి

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త:**
తెలంగాణ రైసింగ్ నినాదంతో మహబూబ్‌నగర్‌లో ఈనెల 30న ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండుగ ముగింపు సభను రైతులు విజయవంతం చేయాలని అశ్వారావుపేట విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులకు రుణమాఫీ చేయడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్నరకానికి బోనస్ అందించిందన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు హాజరు కానున్నారని రైతులు సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఇఓ విజయ్‌బాబు, రైతులు తదితరులు ఉన్నారు.




## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం భద్రాచలం శివారు గ్రామమైన మేడివాయికు చెందిన వేగేశ్న సూర్యనారాయణమూర్తి రాజు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు సమక్షంలో పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## కేజీబీవీ పాఠశాలను తనిఖీచేసిన డీఈవో వెంకటేశ్వరాచారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో కస్తూరిభా విద్యాపాఠశాలను భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీఈవో వెంకటేశ్వరాచారి శుక్రవారం అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాల, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించి పాఠశాల సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థుల విద్యాఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య, జీసీడీవో అన్నామణి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న కాలంలో పార్టీకు పూర్వవైభవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీకు పూర్వవైభవం వస్తుందని, ఆ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొడాలి శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం మండలంలో కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి రివ్యూ నిర్వహించారు. ములకపాడులో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఇప్పటి వరకు మొదటి విడత సభ్యత్వ నమోదుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆయన కార్యకర్తలకు తెలిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు, కోనేరురాము, పాతూరి ప్రసాద్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, దండుగుల రాధాకృష్ణ, కెల్లా వేణు, తదితరులు పాల్గొన్నారు.

## తండా నుంచి జాతీయ స్థాయి హాకీ క్రీడా టీంకు ఎంపికవ్వడం అభినందనీయం

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మారుమూల గ్రామమైన రేగళ్ల తండాకు చెందిన సాయి కిరణ్ ఈనెల ఒకటో తేదీ నుండి నాలుగో తేదీ వరకు మంచిర్యాల జిల్లా గాంధారి లో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హాకీ పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో జార్ఖండ్ రాష్ట్రంలోని రాయపూర్ లో జరిగే జాతీయస్థాయి హాకి పోటీల్లో పాల్గొనే సాయి కిరణ్ ను అభినందిస్తూ రూ.10వేల విలువగల హాకీ కిట్టును అందించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలం గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయికిరణ్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లో కూడా అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని, రాష్ట్రస్థాయి క్రీడలలో అద్భుతమైన ప్రతిభ చూపి జాతీయస్థాయి హాకీ పోటీల్లో పాల్గొనడం చాలా గర్వకారణమని, జాతీయస్థాయిలో కూడా మంచిగా ప్రతిభ కనబరిచి శిక్షణ అందించిన కోచులకు, ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, ఏ ఎస్ ఓ నాగేశ్వరరావు, ఈఎంఆర్ఎస్‌పిఈటి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విజయ వంతంగా వకృత్వ పోటీలు

### -విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన సిఐ రాజు వర్మ

చర్ల, ప్రభాతవార్త :




సమాజంలో అంతరించి పోతున్న మానవత్వ విలువలను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో మార్పు తీసుకు రావాలనే లక్ష్యంతో మీకోసం మేమున్నాం టీమ్ ఆధ్వర్యంలో చర్ల మండల స్థాయి లో సామాజిక సేవలు,మానవత్వ విలువలు,మన భాగస్వామ్యం అనే అంశంపై వకృత్వ పోటీలు నిర్వహించారు. చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఈ పోటీల్లో మండలం లో 13 పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరాయ్యరు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చర్ల సీఐ రాజు వర్మ మొదటి బహుమతి ప్రదానం చేశారు. ద్వితీయ బహుమతిని చర్ల యంపీడీఓ ఈదయ్య, తృతీయ బహుమతి మీకోసం మేమున్నాం కమిటీ తరపున మురళి, ప్రకాష్, ఆంజనేయులు ప్రధానం చేశారు. కన్సోలేషన్ బహుమతి ని పున్నం రామకృష్ణ, భవ్యలు అందచేశారు. ఈ సందర్భంగా సీఐ రాజు వర్మ మాట్లాడుతూ .. విద్యార్థులు పాఠశాల చదివే నాటి నుంచే ఓ లక్ష్యం పెట్టుకుని చదువుతో పాటు క్రీడల్లో, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఎవరైనా యూపీఎస్ పరీక్షలకు సిద్ధం అవుతారో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. మీకోసం మేమున్నాం సహాయక కమిటీ ఆధ్వర్యంలో నిరహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ సమావేశంలో మీకోసం మేమున్నాం కమిటీ చెర్మన్ నీలి ప్రకాష్, అరవింద్, గొట్టిపాటి. శ్రీనివాస్ లు పాల్గొన్నారు. వకృత్వ పోటీలకు డీపీ దాస్, లక్ష్మణ్, కొంగూరు నరసింహారావులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.



## అన్నదానానికి రూ.5,116లు విరాళం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచల క్షేత్రాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ దంపతులు శుక్రవారం సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్రంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ.5,116లు విరాళాన్ని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు శివనాగస్వామికు అందించారు. చిన్న అరుణాచలంలో భక్తులకు నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని, దుమ్ముగూడెం తహసిల్దార్ వ్యక్తపరిచారు.

## ఉద్యోగ నిరతిని చాటుకున్న ఎస్పీఎఫ్ సిబ్బంది

### -అభినందించిన దేవస్థాన ఈవో రమాదేవి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్పీఎఫ్ పోలీసు సిబ్బంది తమ ఉద్యోగ నిరతిని చాటుకున్నారు. వివరాలలోకి వెళితే .. విశాఖపట్నం నుంచి శ్రీస్వామి వారి దర్శనార్ధం గురువారం సాయంకాలం విచ్చేసిన ప్రసన్న అనే భక్తురాలు రూ.లక్ష విలువ గల నల్లపూసల గొలుసును దేవస్థానం ఆవరణంలో పోగొట్టుకుంది. ఈ గొలుసు ఎస్పీఎఫ్ సిబ్బందికి దొరకడంతో విషయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి దృష్టికి తీసుకుని వెళ్ళారు. గొలుసు పోగొట్టుకున్న మహిళను గుర్తించి గొలుసును అందజేయాలని రమాదేవి ఆదేశించారు. శుక్రవారం నల్లపూసల గొలుసును పోగొట్టుకున్న మహిళ దేవస్థానం ఆవరణంలో గొలుసును వెతుకుతూ ఎస్పీఎఫ్ సిబ్బందిని సంప్రదించగా .. గొలుసు సదరు మహిళదే అని నిర్ధారించి ఏఈవో శ్రావణ్‌కుమార్ సమక్షంలో అందజేశారు. నిజాయతీగా వ్యవహరించి నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళకు అందజేసిన ఎస్పీఎఫ్ సిబ్బందిని ఈ సందర్భంగా ఈవో రమాదేవి అభినందించారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపో యారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# దీక్ష దివస్ కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు ఉద్యమ నేతలు

చంద్రుగొండ ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఉమ్మడి చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యమం నేతలు మాట్లాడుతూ… కేసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29 న కేసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష దిగటం జరిగిందన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షను అడ్డుకొని బలవంతంగా అరెస్టు చేసి ఖమ్మం సబ్ జైలుకు తరలించడం జరిగిందన్నారు. అయినా కూడా



కెసిఆర్ పట్టు వీడని విక్రమార్కుడిలా జైలులోనే నిరాహారదీక్షకు దిగటం జరిగిందన్నారు. ఆనాడు కేసిఆర్ చూపించిన స్ఫూర్తే నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడంలో కీలక మలుపు తిప్పిందన్నారు. ఆనాటి స్ఫూర్తి నేడు ప్రతి ఒక్కరిలో రావాలని. మనం అనుకున్న లక్ష్యం సాధించడం కోసం ఇలాంటి దీక్ష దివస్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, నాయకులు మేడా మోహన్ రావు, నరుకుళ్ళ సత్యనారాయణ, సూర వెంకటేశ్వర్లు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసి) మండల అధ్యక్షుడు గాదె లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే జాఫర్ సహాయక కార్యదర్శి వేముల హరీష్, రామిశెట్టి సైదయ్య, శ్రావణ్, గుగులోతు రమేష్, పోట్రు వెంకటేశ్వర్లు, జల్లెల రాము, శ్రీరాం రమేష్, చల్లపల్లి రాజా, అంచ కృష్ణ, ముస్తఫా, బిఆర్ఎస్ నాయకులు కేలోత్ శ్రీనివాస్ నాయక్, రమేష్ , బాబురావు, గఫార్, కళ్లెం వెంకటేశ్వర్లు, యాకూబ్, పాల్గొన్నారు.

# పేదలలో అత్యంత పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి..

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:

పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ మరియు జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు జిల్లాలోని అందరు తాసిల్దారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం మరియు చర్ల మండలాలు ఆరు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య



మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు కొరత ఉన్నందువలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కరకగూడెం మరియు చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్దిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ ఈరోజు తమ పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికను అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.లబ్దిదారుల ఎంపికలో అధికారులు మరియు ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గిరిజనేతరులకి విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి పూజలు



రుద్రంపూర్, నవంబర్ 29 - ప్రభాతవార్త:

మండల పరిధిలో గౌతమ్ పూర్ గ్రామంలో కనకదుర్గ చంద్రమౌళీశ్వర ఆలయం నందు కార్తీక మాస ఆఖరి శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా ఆలయ పూజారి అనిల్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఇంటి దగ్గర నుండి తీసుకువచ్చిన 108 కలిశాల ప్రత్యేక జలాలతో పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పంచాక్షరి మంత్రంతో దేవాలయం మారుమ్రోగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీడబ్ల్యూవో

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 29 - ప్రభాతవార్త:



గంగమ్మకాలనీ(పతీస్ ఫుడ్) అంగన్వాడీ కేంద్రాన్ని డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లెనిన ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణి బాలింతలకు, పిల్లలకు అందుతున్న పోషకాహారం గురించి అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్ ప్రకారం సరుకుల నిల్వలను చూశారు అనంతరం దాతలు స్పాన్సర్ చేసిన టీ షర్ట్ లను గ్రామస్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెం టపాల్వంచ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్వైజర్ శారద, సఖి కేంద్రం రూప అంగన్వాడి టీచర్ బానోతు జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు

## పోటు ప్రసాద్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు: పాషా



కొత్తగూడెం, నవంబర్ 29 - ప్రభాతవార్త:

ఎన్నో ప్రజా, కార్మిక, రైతు, విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజానాయకుడిగా మరింత ఎదుగుతున్న తరుణంలో పోటు ప్రసాద్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మూడు దశాబ్దాలపాటు క్రియాశీలక రాజకీయాల్లో కలిసి పనిచేసి ఆకస్మికంగా మృతిచెందిన పోటు ప్రసాద్ ఉద్యమ స్మృతుల్ని మిగిల్చారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ప్రసాద్ అంతిమ యాత్ర ప్రారంభానికి ముందు సంతాపసభలో మాట్లాడారు. పార్టీ, ప్రజాసంఘాల బలోపేతంకోసం అనునిత్యం పరితపించేవాడని, పార్టీని నమ్ముకునే ప్రజాసేవకు అంకితమైన కార్యకర్తలకు ప్రసాద్ భరోసా అని, ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించే గొప్ప నాయకుడు ప్రసాద్ అని కొనియాడారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాడె మోసి ప్రసాదుతో ఉన్న అనుబంధాన్ని చాటారు. ఆయన లేని లోటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, ఆయన ఆశయాలకు పునరంకితం కావాలని పార్టీ శ్రేణులను కోరారు.

## మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

జూలూరుపాడు, నవంబర్ 29 - ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం టీఎంఎఫ్ (తెలంగాణ గణిత ఫోరం) ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ పరీక్ష సంబంధించిన ప్రశ్న పత్రాలను మండల విద్యాధికారి బి. జుంకీలాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసింహులు ఆవిష్కరించారు. మండల స్థాయి వాలంటీర్స్ లో విజేతలుగా ఇంగ్లీష్ మీడియం నుండి జూలూరుపాడు విద్యార్థి ఎన్ నిశాంత్ ద్వితీయ స్థానం పడమటి నరసాపురం విద్యార్థి బ ఏ బాలాజీ తృతీయ స్థానం సిహెచ్ వార్షేయ , తెలుగు మీడియం నుండి మొదటి నాలుగు స్థానాలు ఓ శ్రావణి గుండెపూడి , డి గౌరీ పాపకొల్లు, బి స్రవంతి గుండెపుడి , ఎం లోకేష జూలూరుపాడు నిలిచారు, వీరికి డిసెంబర్ 11న కొత్తగూడెం జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ జరుగుతాయి, విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా గణిత ఫోరం ట్రెజరర్ లింగయ్య, మండల గణిత ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పురుషోత్తం, జి వెంకటేశ్వర్ రావు, రమేష్ పాల్గొన్నారు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

చంద్రుగొండ ప్రభాతవార్త



గుంపెన సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో గుంపెన సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ సూచనల మేరకు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతుల పండించిన ప్రతి ధాన్యపు గింజను సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాఖ అధికారి శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

## విశ్వహిందు మహాసంఘ్ సభను విజయవంతం చేయండి

చంద్రుగొండ ప్రభాతవార్త

నేడు చంద్రుగొండలో నిర్వహించే విశ్వ హిందూ మహాసంఘ్ గిరిజన పూజారులు సభను విజయవంతం చేయాలని విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామేలు పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రము ఆయన విలేకరులతో మాట్లాడుతూ… రాష్ట్రంలో ఉన్న శివభక్తులు, గిరిజన పూజారులు, సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30వ తేదీన చంద్రుగొండ లోని లక్ష్యా గార్డెన్ లో మధ్యాహ్నం 12 గంటలకు మహా సభను ఏర్పాటు చేయడం జరిగింది న్నారు. ఈ కార్యక్రమానికి నేషనల్ కోఆర్డినేటర్ శాంతి ముఖేష్ నాథ్, మహారాష్ట్ర జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మీ ఠాకూర్, బిజెపి ఉత్తర భారతదేశం ఉపాధ్యక్షులు వీరేందర్ దీర్దాస్ శర్మజీ, రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షులు నితీష్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు వైభవ సూర్య, జాతీయ ప్రధాన కార్యదర్శి కుశాల్ పలివాల్, కర్ణాటక మహామంత్రి మహావీర్ కొరవిజీ, పాల్గొననున్నారు. అలాగే నాలుగు జిల్లాలకు చెందిన గిరిజన పూజారులు తదితరులు పాల్గొన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పండగ వాతావరణంలో ప్రజా పాలన

అళ్లపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ఈ సంవత్సర కాలంలో ప్రజలకు ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలనిప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలని అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు దినోత్స వం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం జరగబోయే రైతుపండుగ లో రైతుల గురించి మాట్లాడతారని అగ్రికల్చర్ ఏఓ అనిల్ కుమార్ అన్నారు. శనివారం జరగబోయే కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే మాటలను ప్రతి ఒక్కరూ చూడాలని అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు అందరూ పాల్గొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు వంశీ విజయ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ చరిత్రను నేటి తరానికి వివరించేందుకే "దీక్షా దివస్"

- కాంగ్రెస్ హామీలతో మోసపోయి మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నం- ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చలేదు- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

కొత్తగూడెం, ప్రభాతవార్త:

కొత్తగూడెం తెలంగాణ భవన్ లో "దీక్షా దివస్"ఇంఛార్జి ఎంపీ రవిచంద్ర నాయకత్వంలో విజయవంతం అయ్యింది కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో అలవికాని 432 హామీలివ్వడంతో ప్రజలు మోసపోయి మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వాన్ని, కేసీఆర్ సుపరిపాలనను పోల్చుకుంటూ





( ఎ ˇ జ లి ఎ ˇ ) ) డ ˇ ౦ బాధపడుతున్నారన్నారు."దీక్షాదివస్"సందర్భంగా ఇంఛార్జిగా నియమితులైన ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో జరిగిన సభలో ఉత్తేజిత ప్రసంగం చేశారు. ఈ సభకు సుమారు 5వేల మంది హాజరయ్యారు, విజయవంతమైంది,గులాబీ శ్రేణులంతా కలిసి ఆత్మీయ విందు ఆరగించారు.సభలో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని నిశితంగా దుయ్యబట్టారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల 69 ఏండ్ల ఆకాంక్షను నెరవేర్చారని,ఉద్యమాన్ని ఆయన చేపట్టకుంటే తెలంగాణ ఏర్పాటు జరిగి ఉండేది కాదన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కారణజన్ముడు అని,తాను సాధించి పెట్టిన తెలంగాణకు పదేళ్ల సారథ్యం వహించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశారని ఎంపీ రవిచంద్ర వివరించారు.రాష్ట్రాన్ని కేసీఆర్ బంగారుమయంగా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ఏడాది పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కేసీఆర్ సుపరిపాలనను రేవంత్ రెడ్డి ఏడాది ప్రభుత్వాన్ని చూసిన ప్రజలు ఇక భవిష్యత్తులో జాతీయ పార్టీలకు ఓట్లేసే పరిస్థితి కనిపించడం లేదని ఎంపీ వద్దిరాజు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ నగరాన్ని,ఐటీ రంగాన్ని కేటీఆర్ గొప్పగా అభివృద్ధి చేశారని, వైద్యారోగ్య రంగాన్ని హరీష్ రావు మరింత మెరుగుపర్చారని ఎంపీ రవిచంద్ర వివరించారు.వచ్చే ఎన్నికలలో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరగడమే కాక, మహిళా, బీసీ రిజర్వేషన్లు కూడా అమలు కానున్నాయని, మన



అక్కాచెల్లెళ్లు 51మంది ఎమ్మెల్యేలవుతారన్నారు. ఇక ముందు రానున్న అన్ని ఎన్నికలలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఈ కార్యక్రమానికి ఇంఛార్జిగా, ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్రతో పలువురు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఫోటోలు దిగారు,సభ విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.

# మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కొత్తగూడెం, ప్రభాతవార్త:

దీక్ష దివస్ సందర్భంగా మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీసుమారు 500 బైకులతో సూపర్ బజార్ సెంటర్ నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు భారీగా సాగిన ర్యాలీర్యాలీకి భారీగా తరలివచ్చిన కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులుఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దీక్ష దివస్ కార్యక్రమం ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారుఈ ర్యాలీలో





పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారు, మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ నాయక్, మేచ్చా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

# జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం విద్యార్థుల ప్రతిభ..

పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ )పోటీలలో అండర్ 17 బాలురల విభాగంలో శ్రీవిద్య స్కూలుకు చెందిన పి నోయల్ విన్సెంట్ జాతీయస్థాయి పోటీల్లో ఫెన్సింగ్ విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి బ్రాంజ్ మెడల్ సాధించారు. అదేవిధంగా జూడో, నెట్ బాల్, బ్యాట్మెంటన్, హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో పథకాలు సాధించడం జరిగినది. అండర్ 14 బాలికల విభాగంలో శ్రీవిద్య స్కూల్ కు చెందిన గరిడేపల్లి భావన కీర్తిక, నవభారత్ పబ్లిక్ స్కూల్ పాల్వంచ



కు చెందిన విద్యార్థులు రోడా గ్రీస్ బ్యాడ్మింటన్ , ఫెన్సింగ్, జూడో విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఎస్ జి ఎఫ్ విద్యార్థులను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ కలవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను అభినందించి, తాను మాట్లాడుతూ క్రీడ నైపుణ్యతను తెలుపుతూ, క్రీడల పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని డివై ఎస్ ఓ మరియు నూతన ఒలంపిక్ కమిటీకి తెలియజేశారు. పిల్లల ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివైఎస్ఓ పరంధామ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నరేష్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అవగాహనకు శ్రీ చైతన్య విద్యార్థుల సేఫ్ ఇండియా కార్యక్రమం

పాల్వంచ టౌన్, నవంబర్ 29 - ప్రభాతవార్త:

పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా శుక్రవారం ట్రాఫిక్ అవగాహనకు సేఫ్ ఇండియా టాపిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్సై సుమన్ హాజరై విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి వాహనదారులను చైతన్య పరిచే విధంగా ట్రాఫిక్ రూల్స్ మరియు హెల్మెట్ ధరించాలని ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించని వారికి పుష్పాలు ఇచ్చి వారి బాధ్యతని గుర్తు



చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమ్య, డీన్ మధు, సి ఇంచార్జ్ నాగబాబు, ఉపాధాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విదార్థులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత




కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 29 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సమీపంలోని స్థానిక బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూరుగు నీరజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జోన్ చైర్మన్ లయన్ మన్నెం జవహర్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, మైదానంలో ప్రతిరోజు ఒక గంట క్రీడలకు సమయం కేటాయించాలని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నవారే చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో, ఉన్నత చదువుల్లో క్రీడా రిజర్వేషన్లు కూడా వినియోగించుకోవాలన్నారు. దేశ విదేశాల్లో క్రీడారంగంలో అత్యున్నత స్థాయికి వెళ్ళిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నీరజ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి, కార్యదర్శి లగడపాటి రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మొరిశెట్టి మోహనరావు, శ్రీధర రావు, బిక్కులాల్, కోటేశ్వర రావు, బుచ్చయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 జీవనభృతి కింద చెల్లించాలి

జూలూరుపాడు, నవంబర్ 29 - ప్రభాతవార్త:




సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ( ఏ ఐ పీకే ఎం ఎస్) ఆధ్వర్యంలో తహసీల్దార్ కా ర్యా ల య ౦ ౦ లో వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు జీవనభృతి కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయాలని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేయాలని ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు కేటాయించాలని వృద్ధులైన వారికి వృద్ధాప్య పెన్షన్ అందజేయాలని తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షురాలు కంగాల వెంకటమ్మ,అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ, టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు,టియుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్ధు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగాపంచామృతాభిషేకం

పాల్వంచ టౌన్, నవంబర్ 29 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శుక్రవారం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, పసుపు, కుంకుమలు సమర్పించి పూజలు చేశారు. ఆన శివరాత్రి సందర్భంగా ఆలయంలో రుద్రహోమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజినికుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరలో ఇసుక తోలకాల కు గ్రీన్ సిగ్నల్




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## డిప్యూటీ సీఎం ఆదేశాలు స్వయం సహాయక సంఘాలకు రీచ్ ల నిర్వహణ బాధ్యతలు

*మధిర నవంబర్ 29 ప్రభాతవార్త*



మధిర మండలంలో ఇసుకతోలకాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు కలెక్టర్ సూచనలతో ఇసుక తోలకాలకు అధికారికంగా అనుమతులు ఇచ్చారు. మధిర నియోజకవర్గంలో వైరా కట్టలేరు మున్నేరు నదుల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకునే దిశగా ఇసుక తోలకాలను అధికారులు నిలిపివేసిన సంగతి తెలిసిందే. కాగా ఇసుక లభ్యత లేకపోవడంతో గృహ నిర్మాణరంగం పై తీవ్ర ప్రభావం పడిందన్న ఆలోచనలు మేరకు స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర మండలంలో వైరా నది నుండి లభ్యమయ్యే ఇసుక రీచ్ లను గుర్తించి మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా అమ్మకాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ కు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ జిల్లా మైనింగ్ ఏడి రావూరి సాయినాథ్ కు ఆదేశాలు ఇచ్చారు. మధిర మండలంలో ప్రస్తుతం కొనసాగుతున్న బుచ్చిరెడ్డిపాలెం రీచ్ తోపాటు, ఖమ్మంపాడు చిలుకూరు గ్రామాలలో ఇసుకను విక్రయించేందుకు వీలు ఉన్నట్లుగా స్థానిక తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఐకెపి ఎపిఓ బీరెల్లి రాంబాబు, మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, దార బాలరాజ్, నిడమానూరు వంశీ లతో కలిసి రీచ్ లను పరిశీలించారు. కలెక్టర్ తక్షణ ఆదేశాలతో బుచ్చిరెడ్డిపాలెం రీచ్ లో స్థానిక ఈశ్వర్ మహిళా సమాఖ్య ద్వారా ఇసుక తోలకాలను అధికారికంగా ప్రారంభించారు. రెండు రోజుల్లో విధి విధానాలు: మధిర నియోజకవర్గ పరిధిలో ఇసుకతోలకాలకు సంబంధించి విధివిధానాలను రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ వెల్లడిస్తారని తాసిల్దార్ రాంబాబు తెలిపారు. ప్రస్తుతం మూడు క్యూబిక్ మీటర్లకు రూ.1500లు డిడి రూపంలో చెల్లించి కూపన్ తీసుకోవాల్సి ఉందని తెలిపారు. పారదర్శకమైన రీతిలో స్థానిక అవసరాలకు తక్కువ ధరలో, అక్రమాలకు తావు లేకుండా ఇసుకను ప్రజలు అందించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలోచనల మేరకు పోలీస్ రెవెన్యూ మైనింగ్ ఐకెపి పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో కమిటీని ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తాసిల్దార్ రాంబాబు వెల్లడించారు. కొద్దిరోజులుగా పట్టణంలో ఇసుక పూలకాలను అధికార యంత్రం పోలీసులు నిలువరించడంతో ఏర్పడిన సమస్యపై భట్టి విక్రమార్క తక్షణ ఆదేశాలు ఇవ్వడం ఇసుకను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చే చర్యలు ప్రారంభం కావడంతో భవన నిర్మాణ కార్మికులు నిర్మాణ యజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పొరపాట్లకు తావు లేకుండా సర్వే వివరాలు నమోదు చేయాలి :



*ముదిగొండ ప్రభాతవార్త నవంబర్ 29.*

సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ముదిగొండ తహశీల్దార్ సునీత ఎలిజబెత్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో జరుగుతున్న డేటా ఎంట్రీ నమోదును శుక్రవారం పరిశీలించారు. ఆన్లైన్ లో ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ నమోదు ను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముదిగొండ మండల వ్యాప్తంగా 25 గ్రామ పంచాయితీలలో 160 బ్లాక్లలో 140 మంది ఎన్యుమరేటర్లు, 15 మంది సూపర్వైజర్లు సర్వేలో పాల్గొన్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం కుటుంబాలు 21,730 కుటుంబాలు వాటిలో అన్ని కుటుంబాలు 100 శాతం సర్వే పూర్తి అయినట్లు పేర్కొన్నారు. సర్వే వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించేందుకు 40 మంది ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే డేటా ఎంట్రీ నమోదు ను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైతే రాత్రింబవళ్ల చేయిస్తామని అన్నారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, మండల పంచాయతీ అధికారి వాల్మీకి కిషోర్, ఏ.ఎస్.ఓ విప్పర్ల సుమన్ ఉన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట




*మధిర నవంబర్ 29 ప్రభాతవార్త*

మధిర మండలం రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్ధినేనిగూడెం గ్రామంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, వ్యవసాయ ట్రాన్స్ఫారముల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సెక్షన్ ఏ ఈ ఎస్ మైథిలి, ఎస్ ఎల్ ఐ పరిమి సత్యనారాయణ, , ఏఎల్ఎంలు బాబు సాహెబ్, నాగరాజు, కృష్ణ మరియు సూరంశెట్టి నాగభూషణం గారితో పాటు సిద్ధినేనిగూడెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షలు మంజూరు

*మధిర నవంబర్ 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రొంపిమల్ల గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి గాను రూ.20 లక్షలను మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. గ్రామపంచాయతీ భవనం లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల సౌకర్యార్థం అడిగిన వెంటనే డిప్యూటీ సీఎం నిధులు మంజూరు చేయడంపై గ్రామ శాఖ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పది విద్యార్థులకు మెటీరియల్ పంపిణి

*కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎస్ఆర్ కాలేజి ఖమ్మం వైస్ ప్రిన్సిపాల్ వల్లపునేని శ్రావణ్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. గణిత ప్రతిభా పాటవ పోటీ పరీక్షల సందర్భంగా హాజరైన ప్రతిభ కలిగిన విద్యార్థిని విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, శ్రీనివాసరావు, వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో ప్రతిభతోనే విద్యార్థి భవిష్యత్తు



*మధిర నవంబర్ 29 ప్రభాతవార్త*

మేధస్సు ను పెంపొందించే గణితంలో ప్రతిభను ప్రదర్శించే విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ వై.ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక టీవీఎం ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో 10వ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా ముగిసింది. టీఎంఎఫ్ మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఊట్ల శంకర్ రావు, షేక్ చాంద్ పాషా లు, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పోలె సుధాకర్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి గణితంపై మక్కువ పెంచుకొని అభ్యాసం చేస్తే భవిష్యత్తు అంతా విజయాల బాట పట్టవచ్చని పేర్కొన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్ కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ విజయవంతం చేసిన గణిత ఉపాధ్యాయులకు, మాటూరు ఆంగ్ల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు కు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎం ఎఫ్ మధిర మండల యూనిట్ సభ్యులు బూసా కోటేశ్వరరావు, ఊట్ల శంకర్ రావు, షేక్ చాంద్ పాషా, అహ్మద్ ఖాన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం పార్కు ఏర్పాటుకు రూ.80లక్షలు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం

*ఎర్రుపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త:*

జమలాపురం గ్రామంలో పర్యాటక టూరిజం పార్కును ఏర్పాటుచేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ.80లక్షలు మంజూరు చేయించారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. పర్యాటక టూరిజం పార్కు ఏర్పాటుతో జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులతోపాటు, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేయించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మండల కాంగ్రెస్ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం

*బోనకల్. ప్రభాతవార్త,*



టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా గార్లపాటి చిన్న రంగారావు మండల ప్రధాన కార్యదర్శిగా రావినూతల గ్రామ నివాసి గుగులోతు రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభ శుక్రవారం స్థానిక సాయిబాబా కళ్యాణమండపం లో జరిగింది. ఉపాధ్యక్షులుగా సౌభాగ్య లక్ష్మి, పి గోపాలరావు కార్యదర్శులుగా కే నిర్మలా కుమారి, వి రామారావు, ఏ నాగేంద్ర, ఎం నారాయణ, ఎన్ వెంకటేశ్వర్లు, సిహెచ్ కోటేశ్వరరావు, పాలకుర్తి రాణి కోశాధికారిగా జెల్లా కోటయ్య ఆడిట్ కన్వీనర్ గా పి నరసింహారావు ఎన్నికయ్యారు.

## పది విద్యార్థులకు అల్పాహారం చేయూత

*బోనకల్.ప్రభాతవార్త,*



మండలంలోని ఆళ్లపాడు.ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించుటకు గాను బతినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బతినేని నాగప్రసాద్ నీరజ దంపతులు శుక్రవారం 20 వేల రూపాయల నగదును హెచ్ఎం శ్రీదేవి కు అందజేశారు. సామాజిక కార్యకర్త మరియు బరకయ్య పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించాలని దాత నాగప్రసాదను కోరగా స్పందించిన ఆయన విద్యార్థుల కు చేయూతని అందించారు. ఎంపీడీవో ఆర్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి మంచిగా చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శాస్త్రి, పాల్గొన్నారు

# త్యాగాల గని పోరాటాల ముద్దుబిడ్డ

### పోటు ప్రసాద్ అజరామరుడు

### అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదం

### ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన చైతన్య స్ఫూర్తి

### ఇబ్బందులకు ఎదురెళ్లిన దిశాలి

### ఆశయం, ఆచరణ, మూర్తిభవించిన ఘనుడు

### పోటు ప్రసాద్ సంతాప సభలో వక్తలు

### విలపించిన అజయ్, పాకాలపాటి, సహా వక్తలు

*ఖమ్మం నవంబర్ 29, ప్రభాత వార్త :*

త్యాగాలకు చిరునామాగా, పోరాటాలకు బాసటగా ఉద్యమ పదాన చిరస్థాయిగా నిలిచిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అజరామరుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా ఉన్నంత కాలం పోరాడే వారి ప్రతి గుండెల్లోనూ పోటు ప్రసాద్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన తెలిపారు. బుధవారం మరణించిన పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదంగా పోటు ప్రసాద్ నిలిచారని కమ్యూనిస్టు ఎలా ఉండాలో, ఎలా పనిచేయాలో ప్రసాద్ అలా పనిచేశారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమం నిస్సేజంలో ఉన్నప్పుడు ఒక స్ఫూర్తిని రగిల్చిన అమరుడు ప్రసాద్ అన్నారు. చాలా మంది కమ్యూనిస్టుగా జీవించాలని ఆశపడేలా, తాపత్రయపడేలా ప్రసాద్ జీవితం సాగిందని కూనంనేని తెలిపారు. ఇబ్బందులకు ఎదురెళ్లడమే ఆ కుటుంబానికి తెలుసని ఒక సంపన్న కుటుంబంలో జన్మించి పేదల కోసం అష్ట కష్టాలు పడిన ఒక త్యాగమయ కుటుంబం పోటు ప్రసాద్ దన్నారు. నాయనమ్మ ఎర్రమ్మ, తండ్రి రాఘవయ్య వారసత్వాన్ని పునికిపుచ్చుకుని పోరాట వారసుడిగా పోటు ప్రసాద్ విద్యార్థి, ట్రేడ్ యూనియన్ రంగాలలో పనిచేసి ఎన్నో సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఏ పని అప్పగించినా పట్టుదలతో, కసితో పనిచేసి విజయాన్ని సాధించేవాడని సమకాలిన రాజకీయాలలో సైద్ధాంతిక అవగాహన కలిగి సిద్దాంతాన్ని ఆచరణలో చూపిన అతి కొద్ది మందిలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. నాటి విద్యార్థి ఉద్యమం నుండినుంచి విద్యుత్ ఉద్యమం, ఇందిరా పార్కు స్వాధీన ఉద్యమం వరకు పోరాటంలో ముందు నిలిచేవారని లాఠీ దెబ్బలైనా తిన్నాడు కాని వెనుతిరగలేదని కూనంనేని తెలిపారు. 2007లో భూ పోరాటాల సందర్భంగా ఖమ్మంజిల్లాలో ప్రసాద్ నిర్వహించిన పాత్ర చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ప్రసాద్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని కాని ప్రసాద్ వేసిన పాదులు పెరిగి వికాసిస్తుండడంతో కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా చేసినందుకు సంతోషం కలుగుతుందన్నారు. ప్రసాద్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని కూనంనేని పిలుపునిచ్చారు.

మమత సంస్థలకు అంకురార్పణ చేసిన పోటు: పువ్వాడ అజయ్

దినదిన ప్రవర్ధమానమై దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద సంస్థలుగా కీర్తి గడించిన మమత సంస్థల ఏర్పాటుకు అంకురార్పణ చేసినవాడు పోటు ప్రసాద్ అని రాష్ట్ర మాజీ మంత్రి పోటు ప్రసాద్ స్నేహితుడు పువ్వాడ అజయ్కుమార్ తెలిపారు. తన సోదరుడు ఉదయ్కుమార్, పోటు ప్రసాద్లు కలిసి ప్రతిభ ప్రజ్ఞ కళాశాలలను స్థాపించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ మా సోదరుడు ఉదయ్కుమార్ మాకెంతో పోటు ప్రసాద్ కూడా అంతేనని తెలిపారు. 42 సంవత్సరాలుగా ఒక జట్టుగా పనిచేశామని మా నాన్న పువ్వాడ నాగేశ్వరరావు ప్రసాద్ మరణం తట్టుకోలేక తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని అది ప్రసాద్ మా కుటుంబానికి ఉన్న అనుబంధమన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమంపై అవగాహన కలిగిన పోటు ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ సారథ్య బాధ్యతలు తీసుకున్నప్పుడు తామెంతో గర్వపడ్డామని సంతోషంతో ఇక కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం తథ్యమనుకుంటున్న సమయంలో ఆయన మరణం అత్యంత బాధాకరమన్నారు. ప్రసాద్ను మననం చేసుకుంటూ అజయ్కుమార్ వేదికపైనే బోరున విలపించారు. బిపోటు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటామని, ఉద్యమానికి తమ నిరంతర సహకారం కొనసాగుతుందని అజయ్కుమార్ తెలిపారు.

సంపూర్ణ కమ్యూనిస్టు ప్రసాద్ : తమ్మినేని

విద్యార్థి ఉద్యమం నుంచి నిన్న మొన్నటి వరకు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా వ్యవహరించిన పోటు ప్రసాద్ జీవితాన్ని పరిశీలిస్తే ఆయన ఒక సంపూర్ణ మానవుడని అన్నింటికి మించి సంపూర్ణ కమ్యూనిస్టు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. కష్ట కాలంలో కమ్యూనిస్టుకు దన్నుగా నిలిచి ఉద్యమ వ్యాప్తికి కృషి చేసిన వ్యక్తులలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. పోటు ప్రసాద్ సంతాప సభలో తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లోనే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందన్నారు. ఒక పక్క బలహీనపడుతూ మరో పక్క అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రసాద్ లాంటి వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. కమ్యూనిస్టుల ఎజెండా లేని దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకమే అవుతుందని ఆయన తెలిపారు. సిద్దాంతాన్ని ఆచరణలో చూపిన గొప్ప మానవతా వాది పోటు ప్రసాద్ అని ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు.

ప్రసాద్ అనుబంధం మరువలేనిది పాయం

పోటు ప్రసాద్ తో తన అనుబంధం మరువలేనిదని ఉద్యమ స్రవంతిలోకి తనను తీసుకు రావడంలో ఆయన అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సంతాప సభలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పోటు ప్రసాద్ తన అనుబంధం కొనసాగుతుందని నిజాయితీకి నిలువుటద్దమన్నారు. కార్యశీలత, ప్రణాళిక తదితర విషయాలు ప్రతి ఒక్కరూ పోటు ప్రసాద్ నుంచి నేర్చుకోవాలని పాయం సూచించారు. ఆయన మరణం సమకాలిన రాజకీయాలకు తీరని లోటని పాయం నివాళులర్పించారు.

నిబద్దత గల కమ్యూనిస్టు : మువ్వా

పోటు ప్రసాద్ అత్యంత నిబద్దత కలిగిన కమ్యూనిస్టు అని కడ వరకు సత్యశీలతతో జీవించారని నీటి పారుదల, అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు తెలిపారు. పోటు ప్రసాద్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిజాయితీపరుడిగా, కార్యదర్శుడిగా పోటు ప్రసాద్ పేరొందారని విజయ్బాబు తెలిపారు. ఆయన మరణం ఖమ్మంజిల్లా రాజకీయాలకు ప్రత్యేకించి పేదల పోరాటాలకు తీరని లోటన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఐ సీనియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మోలానా, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టిడిపి జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎంఎల్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, పలు జిల్లాల కార్యదర్శులు, కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, ప్రసాద్ తనయుడు సాత్విక్, సోదరి పోటు కళావతి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్ బాధ్యులు రామకృష్ణ, పుట్టా లక్ష్మణ్, ఆరికె తదితరులు ప్రసంగించారు.









## సింగరేణి నర్సరీ కాంట్రాక్టు వర్కర్లకు వేతనాలు పెంచాలి

### - గోదావరిలోయ బొగ్గుగని కార్మికసంఘం(ఐఎఫ్టీయూ) రాష్ట్రకార్యదర్శి నాసర్పాష

*మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్29 :*

సింగరేణి నర్సరీల్లో పనిచేసే కాంట్రాక్టు వర్కర్లకు సెంట్రల్జీవో ప్రకారం వేతనాలు పెంచి చెల్లించాలని గోదావరిలోయ బొగ్గుగని కార్మికసంఘం



(ఐఎఫ్టీయూ) రాష్ట్రకార్యదర్శి ఎస్డీ.నాసర్పాష అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి నర్సరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల అన్నివిభాగాల కాంట్రాక్టు కార్మికులకు చెల్లించిన ప్రత్యేక ప్రోత్సాహకం రూ.5వేలు కూడా చెల్లించాలన్నారు. సీఎంపీఎఫ్ స్కీం అమలుచేయాలని సింగరేణి వైద్యశాలలో ఉచితవైద్య సౌకర్యం కల్పిస్తూ మెడికల్ అటెండెన్స్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఇందిరా, రేణుక, లక్ష్మి, దేవి, రాజేశ్వరి, వెంకటమ్మ, షాహీన్, కుమారి, సాంబయ్య, కవిత, త్రివేణి, మనెమ్మ, యాదమని, మల్లమ్మ, రాజకుమారి, శ్రీదేవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ట్యాలెంట్టెస్ట్కు రామానుజవరం విద్యార్థులు

*మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్29 :*

మణుగూరు మండలం రామానుజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 28న కొత్తగూడెం సింగరేణి హైస్కూలులో జరిగిన



చెకుముఖి ట్యాలెంట్ టెస్ట్లో జిల్లాస్థాయిలో ప్రథమస్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి జి.స్వర్ణజ్యోతి తెలిపారు. ఆమె శుక్రవారం రాష్ట్రస్థాయి ట్యాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికైన విద్యా ర్థులను అభినందించారు. ఆదిలాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు బి.తేజస్వీ, సీహెచ్.హేమశ్రీ, బి.హర్షిణీలు ఎంపికైనట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.యశోద, శ్రీలత, ఉపా ధ్యాయులు ఎస్.రమేష్, వనిత, భుజంగరావు, వివి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వసతిగృహంలో హెల్త్క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్29 :*

మణుగూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని లంకమల్లారం గ్రామంలోగల టీజీ టీడబ్ల్యూయూఆర్జేసీ(బాలికల) వసతిగృహం నందు హెల్త్క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పాఠించాలని సూచించారు. విద్యార్థులకు సికిల్సెల్ పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. అనంతరం వంటశాల, స్టాక్రూమ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, హెల్త్అసిస్టెంట్లు రాంప్రసాద్, ఉమేష్, సుమ, వినయ్, శైలజ, భవానీ తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 6న ఖమ్మంలో రాజ్యాధికారం, మహిళా రిజర్వేషన్లపై సదస్సు

ఖమ్మం, నవంబర్ 29, ప్రభాతవార్త

వీరనారీమణుల ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని శ్రీ భక్తరావదాసు కళాక్షేత్రంలో రాజ్యాధికారం మహిళా రిజర్వేషన్లు, బహుజన మహిళల కర్తవ్యంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సమితి అధ్యక్ష, కార్యదర్శులు భుక్యా ఉపేంద్ర బాయి, బి.త్రివేణి తెలిపారు. భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెద్కర్ వర్ధంతిని పురష్కరించుకుని ఈ కార్యక్రమాన్ని తలపెట్టామని కార్యక్రమంలో ఆదివాసీ, గిరిజన సంస్కృతిక కళా ప్రదర్శనతోపాటు ప్రముఖ బహుజన కళాకారులు గజ్జల అశోక్, ఫక్రుద్దీన్, కొమ్ము రమ బృదంచే ధూందాం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు కులమత, రాజకీయాలకు అతీతంగా బహుజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్పాడురంగాపురంలో మహా యజ్ఞం

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 29 ప్రభాతవార్త



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల రెండవ డివిజన్ పాండురంగాపురంలో శ్రీ రామ లింగేశ్వర మహాలక్ష్మీ ఆలయం, ప్రాంగణంలో అఖిల విశ్వ గాయత్రి పరివార్, ఖమ్మం శాఖ. ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాయత్రీ మహాయజ్ఞంమునకు ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ జ్యోతి ప్రజ్వల కార్యక్రమాన్ని నిర్వహించి యజ్ఞ పూజను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక కార్పొరేషన్ మలిదు వెంకటేశ్వర్ల, ఆలయ కమిటీ సభ్యులు గాయత్రి పరివార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న రజక వన సమారాధన

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 29 ప్రభాతవార్త

ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోట గోళ్ళగూడెం రోడ్ లో డిసెంబరు 1,న రజకుల వన సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి మఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్. మాజీ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని నిర్వాహక కమిటి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్ర్యమాలను తిలకించి రజక వన సమారాధన కార్యక్రమం జయప్రధం చేయవలసిందిగా వారు కోరురా రు.

# ప్రత్యేక ప్రాధాన్యతతో సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రత్యేక క్లీనిక్**

**సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల కోసం ప్రత్యేకంగా హెల్పర్ల ఏర్పాటు**

**సీనియర్ సిటిజన్స్ వైద్య సేవలు విభాగాన్ని వినియోగించుకోవాలి**

**జిల్లా ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్ వైద్య సేవలను ప్రారంభించిన కలెక్టర్**



ఖమ్మం, నవంబర్ 29, ప్రభాతవార్త

సీనియర్ సిటిజన్స్ కు జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక ప్రాధాన్యతతో ఒకేచోట వివిధ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ ల కొరకు ప్రత్యేక వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు.సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగంలో అందించే సేవలు, అక్కడ ఉన్న వసతులు మొదలగు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి వైద్యం చేయించుకొని వెళ్ళే వరకు పాటించాల్సి న పద్ధతుల గురించి కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వివిధ రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇంకా ఏం వసతులు కావాలి వంటి అంశాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రదర్శించిన బోర్డు లోని మెడిసిన్ వివరాలను మెడిసిన్ డిస్పెన్సరీలోకి వెళ్లి బోర్డుపై ఉన్న మందులు ఉన్నాయో లేదో స్టాక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగం ద్వారా సంపూర్ణ సేవలు అందించాలని, ఇక్కడ వృద్దుల కోసం హెల్పర్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల విభాగంలో ప్రత్యేకంగా ఓపి నిర్వహించడం జరుగుతుందని, దీనిని అవసరమైన వృద్ధులు వినియోగించు కోవాలని కలెక్టర్ తెలిపారు. సీనియర్ సిటిజన్ వైద్య సేవల కోసం వస్తే మన కుటుంబ సభ్యులు వచ్చినట్లు భావించి చికిత్స అందించాలని, సీనియర్ సిటిజన్స్ విభాగంలో స్టూలు కాకుండా కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష గది వద్దనే టెస్టులు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, వృద్ధులను ఆసుపత్రిలో అటు, ఇటు తిప్పకుండా ఒకే దగ్గర సేవలు అందే విధంగా చూడాలని అన్నారు. ప్రతి ఓపి రూమ్ వద్ద వైద్యులు ఏ సమయంలో అందుబాటులో ఉంటారో తెలుపుతూ స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బంది ఔట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాల్సి ఉన్న జాబితా వివరాలతో కూడిన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఫార్మసీ ఇంటర్న్ షిప్ క్రింద విధులు నిర్వహించే విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని, ఇంటర్న్ షిప్ సమయంలో విధులకు హాజరు కాకపోతే భవిష్యత్తులో విధులు ఎలా నిర్వహిస్తారని, రాని ఫార్మసీ స్టూడెంట్ ల పై వారి కళాశాల ప్రిన్సిపల్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయిస్తామని, అత్యధికంగా అవసరమున్న చోట వీరి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో ఎక్కడపడితే అక్కడ ఉన్న గోడ ప్రతులను తొలగించి, ఎంట్రన్స్ లోపల ఒకే దగ్గర కనపడే విధంగా అంటించాలని అన్నారు. ఆసుపత్రిలో లైటింగ్ మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 డిస్పెన్సరీ సోమ్లా నాయక్, సూపర్వైజర్ పద్మావతి, డా. సతీష్, డ్యూటీ డాక్టర్ లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**

ఖమ్మం, నవంబర్ 29, ప్రభాత వార్త :

డిసెంబర్ 1, 2న రెండు రోజుల పాటు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా డిసెంబర్ 1న పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట చౌరస్తా వద్ద గల టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో, డిసెంబర్ 2న మధిరలోని రెడ్డి ఫంక్షన్ హాలులో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లురల్, ఖమ్మం రూరల్



## వనసమారాధనలో స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల అల్లరే అల్లరి

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 29, ప్రభాతవార్త



ఇద్దరు పిల్లలు ఎవరైనా ఒకచోట చేరితే వారు చేసే అల్లరి అంతా ఇంతకాదు... అలాంటిది ఓ సాముహంగా పిల్లలంతా ఒకచోటకు చేరితే వారు చేసే అల్లరి మాటల్లో చెప్పలేం. కార్తీక మాసం పురస్కరించుకుని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో చెరుకూరి వారి మామిడి తోటలో నిర్వహించిన వనసమారాధనలో పాఠశాల పిల్లలంతా ఓ చోటకు చేరి ఆటలు ఆడుతూ... పాటలు పాడుతూ ... ఈలలు వేస్తూ గోల గోల చేశారు. అల్లరి చేయడానికి కాదేది అనర్హం అన్న చందంగా వనమంతా కలియ తిరుగుతూ సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల ఆటల పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్న చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మధ్యాహ్నం సమయంలో పసందైన వంటకంబు పెట్టించి మరీ పాఠశాల యజమాన్యం పిల్లలందరినీ ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య తదితరులు పాల్గొన్నారు...

# కొత్తవారు వస్తే వెంటనే సమాచారమివ్వాలి

**- మారుమూల గొత్తికోయ గ్రామం బుడుగులలో**

**కార్డెన్ సెర్చ్ : మణుగూరు సీఐ సతీస్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్29



ఎవరైనా కొత్తవారు గ్రామంలోకి వస్తే వెంటనే సమాచారమివ్వాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మారుమూల గొత్తికోయ గ్రామం బుడుగులలో కొత్తగూడెం స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వచ్చేనెలలో బుగ్గ, ఖమ్మంతోగు, బుడుగుల గ్రామాలకు సంబంధించి భారీ మెడికల్ క్యాంపు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. తొలుత గ్రామస్తులకు రగ్గులు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# సికిల్ సెల్ వంశపారంపర్యంగా సంక్రమించే వ్యాధి

**18 సంవత్సరాలలోపు వయస్సు వారికి వైద్య పరీక్ష తప్పనిసరి**

**డాక్టర్ దుర్గాభవాని**

*పినపాక ప్రభాతవార్త, నవంబర్ 29.*

మానవ శరీరంలోని రక్తంలో ఏర్పడే అపసవ్యత పరిస్థితిని సికిల్ సెల్ వ్యాధి అంటారని, ఈ వ్యాధి వంశపారంపర్యంగా వచ్చేధని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలిపారు. మండల పరిధిలోని పాతిరెడ్డిపాలెం వైద్య సబ్ సెంటర్ పరిధిలో జరుగుతున్న సికిల్ సెల్ పరీక్షలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యాధికి గురైనవాళ్లలో ఎర్రరక్త కణాలు ప్రత్యేకమైన సికిల్ (కొడవలి) రూపాన్ని సంతరించుకుంటాయన్నారు. సాధారణంగా 125 రోజులు బతకాల్సి ఉండగా 25 రోజుల్లోపే చనిపోతాయని దానివల్ల న్యుమోనియా, తీవ్రమైన కీళ్లనొప్పులు, అవయవాల వాపులు, స్ట్రోక్ ప్రమాద సూచికలు వ్యాధికి సంబంధించి



ప్రధాన లక్షణాలుగా కనిపిస్తాయని తెలిపారు. సరైన చికిత్స అందని క్రమంలో శరీరంలోని పలు అవయవాలను ఇది దెబ్బతీస్తుందని వివరించారు. ఇటీవల జాతీయ ఆరోగ్య సర్వే ప్రకటించిన వివరాలను బట్టి చూస్తే రాష్ట్రంలోని చిన్నారులు పెద్ద సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియా బారిన పడుతున్నారన్నారు. సరైన అవగాహనలేక, గుర్తించడంలో ఆలస్యం వల్ల అనేకమంది బాధితులుగా మారుతున్నారని సికిల్ సెల్ పరీక్షలకు ప్రజలు సహకరించాలని కోరారు. 2047 సంవత్సరానికల్లా సికిల్ సెల్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక జన్యు రక్త వ్యాధి అని ఇది బాధిత రోగి యొక్క మొత్తం జీవితాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. భారతదేశంలోని గిరిజన జనాభాలో సర్వసాధారణం అని కానీ గిరిజనేతరులలో సైతం సంభవిస్తుందన్నారు. కార్యక్రమం సున్నా నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు గల మొత్తం జనాభాను కవర్ చేసే మిషన్ మోడ్‌లో నిర్వహించబడుతుందన్నారు. అనంతరం మండల పరిధిలోగల ఎల్జిరెడ్డిపల్లి, మినీ గురుకులం పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. విద్యార్థులందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనారోగ్య సమస్యలు ఉంటే వార్డెన్ సహాయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఫుడ్ పాయిజన్ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాభ్యాసలో సహపంక్తి భోజనాలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29 :*



మండలంలోని సంతోష్‌నగర్‌లోగల శ్రీవిద్యాభ్యాస పాఠశాలలో శుక్రవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 కార్మికుడు దేశబోయిన మధుసూదన్-చంద్రిక దంపతుల కుమార్తె సాయిమనోజ్ఞ పుట్టినరోజు సందర్భంగా సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి, సుహాసినీదేవి, స్వాతి, కావేరి, సుజాత, కోలా వెంకటేశ్వర్లు, ఐలమ్మ, సతీష్, సుకుమార్, శేఖర్, కిరణ్, శ్రీధర్, బానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వయోపరిమితి పెంచాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఇఫ్టూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29 :*



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వయోపరిమితి 61ఏళ్లవరకు పెంచాలని కోరుతూ శుక్రవారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, గురుమూర్తి, శివరామకృష్ణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29 :*

మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావులు పరిశీలించారు. తప్పులు లేకుండా వేగవంతంగా నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

*అశ్వాపురం, నవంబర్ 29, ప్రభాత వార్త*



మండల పరిధిలోని గొంది గూడెం పంచాయతీలో వు న్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బి స్వర్ణ మెనూ ప్రకారం భోజనం వడ్డించేది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంట వరప్రసాద్, మండల విద్యాశాఖాది కారి వీరస్వామి, పాల్గొన్నారు.

## ఫంగల్ తుఫాన్ నేపథ్యంలో అన్నదాతలు కలవరం

*అశ్వాపురం, నవంబర్ 29, ప్రభాతవార్త.*



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ఫంగస్ తుపాన్ నేపథ్యంలో శుక్రవారం వాతావరణం లో మార్పులు చెంది, మేఘాలు అలుముకున్నాయి. మండలంలో వానాకాలం వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతుం డ టం తో రైతులు కలవరం చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలకు రైతులు బలవుతూనే ఉన్నారు. కల్లాలలో దాన్యం ఆరబోసిన రైతులు వాతావరణ మార్పులతో ధాన్యం తడవకుండా రక్షించుకునేందుకు టార్పాలి న్ లతో ఉరుకులు పరుగులు తీశారు.

## ఓపెన్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్స్ ప్రత్యేక గడువు పెంపు

*బూర్గంపహాడ్ ,నవంబర్ 29,ప్రభాతవార్త:.*



202425 విద్య సంవత్సరానికి ఓపెన్ 10వ తరగతి ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పొందుటకు డిసెంబర్ 11వ తేదీ ఆఖరి తేదీ అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్య, అసిస్టెంట్ కోఆర్డినేటర్ నాగేశ్వరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు . ఓపెన్ లో చేరుటకు ఎటువంటి విద్యార్హత లేకపోయినా 14 సంవత్సరాలు నిండి, పుట్టిన తేది దృకరణ పత్రంతో పదోవ తరగతి ప్రవేశం పొందవచ్చని, కేవలం 5సబ్జెక్ట్స్ తో ఒకే సంవత్స రంలో ఇంటర్ 6 నెలల గడువులోపు పూర్తి చేయవచ్చు అని తెలిపారు, రెగ్యులర్ ఇంటర్, టెన్త్ కి ఓపెన్ స్కూల్ ఇచ్చే సర్టిఫికెట్స్ కి ఎటువంటి తేడా లేదు రెండు సమానం అని ఈ సంద్భంగా తెలిపారు, ఓపెన్ ఇంటర్ తో పాటు జేఈ మెయిన్ ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తుల చేసుకోవచ్చు అని ఇదే ఆఖరి అవకాశం వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు ..అడ్మిషన్ పొందిన వారికి ఉచిత పాఠ్య పుస్తకాలు సెలవు దినాలలో తరగతులు నిర్వచబడును అని తెలియజేశారు ఒక సారి అడ్మిషన్ పొందినవారు అర్హులని పేర్కొన్నారు. 5 సంవత్సరాలు వరకు పరీక్షలు రాసుకోవటానికి అర్హత కల్గి ఉంటారని అని తెలిపారు, అదే విధంగా రెగ్యులర్ ఇంటర్ లో ఫెయిల్ అయినవారు టి ఓ సి ద్వారా కేవలం మూడు సబ్జెక్ట్స్ తో ఓపెన్ ఇంటర్ పూర్తి చేయవచ్చు అని తెలిపారు, గతం లో ఎవరైనా ఓపెన్ ఇంటర్ చదివేందుకు పది పాస్ చదివి ఫెయిల్ అయిన వారు 10 సంవత్సరాలు అయిన రీ అడ్మిషన్ పొంది గతలో ఫెయిల్ అయిన సబ్జెక్ట్స్ మాత్రమే వ్రాసుకొని పాస్ అయ్యే అవకాశం కలదని తెలియజేశారు . పూర్తి వివరాలకు తెలుగు అధ్యాపకులు అసిస్టెంట్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు , ఫోన్ నెం 9701916240 సంప్రదించాలని కోరారు

## అడవిలో అగ్ని ప్రమాదం పర్యావరణానికి పెను ప్రమాదం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త:*



అడవిలో అగ్ని ప్రమాదం పర్యావరణానికి పెను ప్రమాదమని ములసమదుగు సెక్షన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అనార్కలి అన్నారు. శుక్రవారం సోంపల్లి బీట్ బుడ్డగూడెం గ్రామంలో అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, పోడు వ్యవసాయంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని, మాట్లాడుతూ కొత్తగా అడివిని, ప్లాంటేషన్ ను పోడు భూముల కొరకు నరకవద్దని తెలిపారు. అడవిలో వన్యప్రాణులకు హాని కలిగించే ఉచ్చులు, బాణాలు, క్రిమసంహారక మందులు, కరెంటు పెట్టడం వంటివి చేయవద్దని సూచించారు. ఈ సదస్సులో బీటీ ఆఫీసర్స్ సొడే శ్రీరాము, దొడ్డ రామ్మూర్తి, నాగరాజు, సురేష్, పద్మ, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, మాజీ వార్డు సభ్యులు బొర్రా కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ ను కోర్టులో హాజరు పరచాలని ఎన్ డి ప్రదర్శన..

**ఇల్లందు, నవంబర్ 29, ప్రభాతవార్త:**
సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందులో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడారు. ఇల్లందు మండలం, ఎల్లాపురం గ్రామంలో ఇంటి వద్ద అనారోగ్యంతో ఉన్న రమేష్ ను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారన్నారు. ఇప్పటివరకు ఆయన ఆచూకీ పోలీసులు ప్రకటించకపోవడంతో కుటుంబ సభ్యులు, ప్రజలు ఆందోళనలో ఉ



న్నారన్నారు. పోలీసులు అనుసరిస్తున్న వైఖరి రమేష్ కు ప్రమాదాన్ని తలపెట్టేందుకు చూస్తున్నారని అనుమానించాల్సి వస్తున్నదని ఆరోపించారు. ఇది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అన్నారు. రమేష్ దశాబ్దాలుగా ఆదివాసి, పేద ప్రజల పక్షాన పోడు భూముల ర క్షణకై ఉద్యమించడమే కాకుండా అనేక పోరాటాలకు దండుగా ఉన్నాడన్నారు. అనునిత్యం ప్రజల కోసం పోరాడుతున్న రమేష్ ను ఎలాంటి చిత్ర హింసలకు గురి చేయకుండా, ప్రాణ హాన్ని తలపెట్టకుండా తక్షణమే కోర్టులో హాజరు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. రమేష్ ను కోర్టులో హాజరు పరిచే వరకు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరావు, కోలా లక్ష్మీనారాయణ, నందగిరి వెంకటేశ్వర్లు, సారంగపాణి, నాగేశ్వరరావు, సక్రు, ప్రకాష్, జానకి ,ప్రసాద్, నరసింహారావు, చింత ఉదయ్ తదితరులు ఉన్నారు.



## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రేనోవేషన్ చేసిన పనులను ప్రారంభించిన జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త:**



సింగరేణి ఇల్లందు ఏరియా టేకులపల్లి హైటెక్ కాలనీ నందు రేనోవేషన్ చేసిన చిల్డ్రన్స్ పార్క్, సిఇఆర్ క్లబ్, షటిల్ కోర్ట్ లను ఏరియా జియం జాన్ ఆనంద్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ఫ్యామిలీ డే వేడుకల సందర్భంగా మాట్లాడుతూ.....సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అదే విధంగా ఉద్యోగుల సంక్షేమానికి అంతే ప్రాధాన్యత ఇస్తుందని, ఇటువంటి వేడుకలు నిర్వహించడం వలన ఉద్యోగులకు, యాజమాన్యం మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని ఎటువంటి భిన్న అభిప్రాయాలు లేకుండా అందరూ ఒక తాటిపై వచ్చి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తోడ్పడతాయని తెలిపారు. అనంతరం ఫ్యామిలీ డే సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన ఉద్యోగుల కుటుంబాల మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈనెల 30న ఉద్యోగ విరమణ పొందుతున్న జిఎం జాన్ ఆనంద్ ను సి. ఇ. ఆర్ క్లబ్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవింద రావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శివశంకర్,గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రాజారామ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు, సిఇ ఆర్ క్లబ్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గణితంలో మెళకువలతో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
గణితంలో విద్యార్థులు మెళకువలు నేర్చుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో గౌట్ హై స్కూల్ టేకులపల్లి విద్యార్థులు వి శ్రీహరిణి, నీరజ్, అక్షిత్, వికాస్ లు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించినట్లు పాఠశాల హెచ్ఎం తెలిపారు. గణిత ఉపాధ్యాయులు స్వరూప, సురేష్, రాణి, లెనిన్ లు విద్యార్థులను అభినందించారు.

## దీక్ష దివస్ లో ఉద్యమకారులకు సన్మానం

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్ష దివాస్ లో 2001లో ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు కుమ్మరి కిరణ్ కుమార్, లాలు లను బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, ఉద్యమకారుడు దిండిగాల రాజేందర్, వద్దిరాజు రవిచంద్ర, వనమ వెంకటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టేకులపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వరప్రసాద్, బోడ బాలు నాయక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం సిబ్బందికి శిక్షణ

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి, జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 2నుండి 15కు వరకు జరిగే కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం పై వైద్య సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ శుక్రవారం నిర్వహించినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ,9 గంటల వరకు 20 ఇండ్లను దర్శించి, ప్రతీ కుటుంబంలోని ప్రతి ఒక్కరిని సునిశితంగా పరిశీలించి, అనుమానాస్పద వ్యాధి లక్షణాలు ఉంటే, వారిని గుర్తించి తగిన పరీక్షలు చేసి వారికి వెంటనే మందులు ఇప్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్యా, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,నాగు బండి వెంకటేశ్వర్లు, కౌసల్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం..



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ గిరిజన అశ్రమ పాఠశాలలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ సింగ్ తెలిపారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అమర్ సింగ్, ఉపాధ్యాయులు తారాబాయి, రమాదేవి, హాము, ఈ పీ రాజు, బాలరాజు, సైదులు, మోతిలాల్, రవికుమార్, మంగమ్మ, జానకి, రాంబాబు, కిషోర్ సింగ్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, డిప్యూటీ వార్డెన్ నాగేశ్వరావు, బద్రు, సామ్య, వర్కర్లు విజయ, శాంతి, వెంకట్ రామ్, నాగులు , ధనమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

**ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లందు పురపాలక భవన ఆవరణలో డ్వాక్రా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ప్రారంభించారు. మహిళలు అన్ని విభాగాల్లో ముందుకు సాగాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. డ్వాక్రా రుణాలు తీసుకుని గ్రూప్ ద్వారా కలిసికట్టుగా వ్యాపారాలు నిర్వహిస్తే మంచి ఫలితాలు అందుతాయని తెలిపారు. మున్సిపల్ భవన ఆవరణలో క్యాంటీన్ ఏర్పాటు చేసినవారికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం పదార్థాలు విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుశావలి , ఎకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి గారు, టిపిఓ సతీష్ గారు, మున్సిపల్ కౌన్సిలర్లు అంకెపాక నవీన్ కుమార్, కుమ్మరి రవీందర్, సయ్యద్ ఆజాం మెప్మా నాగమణి, మెప్మా సభ్యులు డ్వాక్రా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ ఆపరేటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:**
ఇటీవల సబ్ జైల్ బస్తికి చెందిన కేబుల్ ఆపరేటర్ రమేష్ అనారోగ్యంతో మరణించిన విషయం విధితమే.వారి కుటుంబానికి పట్టణ కేబుల్ ఆపరేటర్స్,ఇంటర్నెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.12.500 ఆర్థిక సహాయం అందించడం జరిగింది . ఈ కుటుంబానికి సహాయం అందించిన ప్రతి ఒక్క ఆపరేటర్ కి మరియు ఎమ్మెస్ ఓ లకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో కిరణ్, ఫయాజ్,రాజేష్, వేణు తదితరులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని పిఎసిఎస్ చైర్మన్ మెట్ల రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంల మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ కార్యక్రమం ఉద్దేశాన్ని తెలియజేశారు. రైతులకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో భాగంగా రైతు రుణమాఫీ ఇల్లందు నియోజకవర్గంలో దాదాపుగా కోటిన్నరపైగా లబ్ధి జరిగిందన్నారు. రైతులకు సన్నారకానికి కింటాకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని, రైతు పెట్టుబడి లో భాగంగా రైతులకు 15000 కౌలు రైతులకు 12000 అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు బీమా ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలతో రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ కార్యాలయం ముందు శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ కు అందజేశారు. మధ్యాన భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు, వేతనాలు ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న గుడ్ల బిల్లులు ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాలకు వేస్తున్నట్టు గుడ్లు సరఫరా చేయాలని లేని పక్షంలో పిల్లలకు గుడ్లు పెట్టడం డిసెంబర్ ఒకటో తారీకు నుండి గుడ్లు పెట్టడం మానేస్తమని పేర్కొన్నారు. ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని అవసరమైన గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ స్పందిస్తూ గుడ్ల బిల్లులు మెనూ ఛార్జీలకు సంబంధించి ప్రభుత్వానికి వినతులు పంపుతాము పెంచే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో మధ్యాహ్న భోజన పథకం భద్రాద్రి ప్రధాన కార్యదర్శి సుల్తానా సీఐటీయూ జిల్లా నేతలు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, సంఘం మండల కార్యదర్శి కుమారి మధ్యాహ్న భోజన కార్మి కులు బుర్రి పద్మ,రాణి,జయ,కౌసల్య, రాములమ్మ,పగద్మ, స్వరూప, సరస్వతి,లచ్చుమ్మ, లీలా,సుజాత పాల్గొన్నారు

## పది విద్యార్థులకు అదనపు తరగతులు



*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త:*
విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాలు పెంచి వార్షిక పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధనే లక్ష్యంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం నుండి అదనపు తరగతులను ప్రారంభించారు. డిసెంబర్ నాటికి సబ్జెక్టుల వారీగా సిలబస్ పూర్తిచేసి రివిజన్ చేపట్టుటకు హైస్కూల్ హెచ్ఎం పి హరిత ప్రత్యేక ప్రణాళికను చేపట్టారు. ప్రతీరోజు ఉదయం 8గంటల నుండి 9 గంటల వరకూ, సాయంత్రం 4.15 నుండి 5.15 వరకూ సబ్జెక్టు వారీగా అదనపు తరగతుల ప్రణాళికను చేపట్టి తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతీ సబ్జెక్టుకు టీచర్ ఆరుగురు విద్యార్థులను అడాప్ట్ చేసుకొని వారిని సమన్వయ పరుస్తూ ప్రతీరోజూ తరగతులకు హాజరయ్యేలా చూస్తున్నారు. ప్రతీసబ్జెక్టుకు రోజుకో లఘు పరీక్షను నిర్వహించి విద్యార్థుల ప్రగతిని అంచనా వేస్తున్నారు. ప్రతీ విద్యార్థి ఈ తరగతులను వినియోగించుకునేలా తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరించామని హెచ్ఎం తెలిపారు.

## బ్యాంకర్‌లతో సిఐ సమీక్ష సమావేశం



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త:*
స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం అశ్వారావుపేట సర్కిల్ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాల బ్యాంక్ మేనేజర్‌లు, ఎటిఎం ఇంచార్జిలతో సిఐ టి కరుణాకర్ సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై సూచనలు చేశారు. బ్యాంకుల వద్ద, ఎటిఎంల వద్ద దొంగతనాలు జరగకుండా తీసుకుంటున్న పటిష్ట చర్యలు, సిసి కెమేరాల గురించి మాట్లాడారు. తప్పనిసరిగా పూర్తిస్థాయిలో సిసి కెమేరాలు వినియోగంలో ఉండే విధంగా చూడాలని, ఇతర సెక్యూరిటీకి సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు యయాతి రాజు, సాయి కిషోర్ రెడ్డి, అదనపు ఎస్ఐ రామ్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మద్యాహ్నభోజన నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త:*
మద్యాహ్నభోజన నిర్వహణలో పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మండల అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కావిడగుండ్ల ఆశ్రమ పాఠశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ఎంపిఓ ప్రసాదరావు, ఎపిఎం వెంకటేశ్వర రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం అందించే ఆహార పదార్థాలను రుచి చూశారు. కిచెన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూసుకోవాలని ముఖ్యంగా ఆహారం విషయంలో అశ్రద్ధ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



*దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:*
విద్యార్థులలో పఠనాశక్తి, ఉత్తమ గుణాలు పెంపొందించేందుకు రామకృష్ణ మిషన్ ముద్రించి పుస్తకాలను శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు ఆదర్శ విద్యార్థి లక్షణాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా సీనియర్ విభాగంలో జి మేఘన ప్రథమ, కె భార్గవి ద్వితియ, జూనియర్స్ విభాగంలో జె సృజన ప్రథమ, సిహెచ్ రమేష్ ద్వితీయ స్థానాలు సాధించారు. విజేతలకు ఆంగ్ల నిఘంటువులను అందజేశారు. ఇదిలా ఉండగా హెచ్ఎం జగపతి మాట్లాడుతూ రామకృష్ణ మిషన్ ముద్రించిన పుస్తకాలు నేడు 100 మంది విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఈ బుక్‌లో ఆదర్శ విద్యార్థి కలిగి ఉండాల్సిన లక్షణాలు ఉన్నాయన్నారు. వాటిని తెలుసుకొని పాటించడానికి ఈ బుక్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌అప్పారావు, ఉపాధ్యాయులు వై ఉప్పలరెడ్డి, పి సత్యనారాయణ, కె అప్పారావు, కె ప్రభాకర్, మోహిని, సుజాత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ మండల కమిటీని విజయవంతం చేయాలి

*దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:*



డిసెంబర్ 3న ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ జరుగుతుందని ఎంఆర్‌పిఎస స్టేట్ కార్యదర్శి కొలికపోగు కాంతారావు తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల స్థాయి సమావేశానికి మండలంలోని ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు ముసలయ్య, రాయల పుల్లారావు, రావూరి వీరయ్య, గద్దల వెంకటరమణ, కలికపోగపాల్గొన్నారు.

## పూసుకుంటలో పర్యటించిన అధికారులు



*దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:*
గవర్నర్ దత్తత గ్రామమైన మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో మండల అధికారులు, ఐటిడిఎ అధికారులు పర్యటించారు. శుక్రవారం గ్రామంలో పర్యటించిన అధికారులు గ్రామస్థులతో సమావేశం నిర్వహించి వారి యొక్క స్థితి గతులు, మౌలిక వసతుల కల్పన, సౌకర్యాలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామస్థులతో మాట్లాడి గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయాలో, అక్కడ నివసించే వారికి ఎటువంటి సదుపాయాలు కావాలో, వ్యవసాయానికి సంబంధించి ఎలాంటివి కావాలనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఓ ఉదయ్, భాస్కర్‌రావు, జెడిఎం హరికృష్ణ, తహశీల్దార్ చందా నరేష్, ట్రైకార్ అధికారి రామ్ కుమార్, ట్రైబ్ల్ వెల్ఫేర్ ఎఇ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ సంబరాల్లో పాల్గొనండి: ఎఓ

*దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:*
నేడు మండలంలో జరిగే రైతు పండుగ సంబరాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎఓ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, సన్నరకం ధాన్యానికి రూ. 500ల బోనస్, రైతులకు పెట్టుబడి సాయం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ద్వారా రూ.10,444కోట్లు రైతులకు అందించిన శుభసందర్భంలో రైతు పండుగ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడి మహబూబ్‌నగర్‌లో ప్రారంభిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంను రైతులతో పాలుపంచుకు నేందుకుగండుగులపల్లి రైతువేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రైతుల తో మాట్లాడతారని హాజరై విజయవంతం




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నాసియాకు ప్రథమ బహుమతి



*దమ్మపేట ,ఏజెన్సీ,నవంబర్ 29 ప్రభాతవార్త :*
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభా పాటవ పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో ఇంగ్లీష్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్కే. నాసియా ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్కే. నసియా కు ప్రధానోపాధ్యాయురాలు టి. ఉషారాణి, ఎంఈఓ కే. లక్ష్మి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసి అభినందించారు.

## రైతు పండుగ ను విజయవంతం చేయండి

*దమ్మపేట, ఏజెన్సీ ,నవంబర్ 29 ప్రభాతవార్త :*
తెలంగాణ రైసింగ్ నినాదంతో మహబూబ్ నగర్ లో తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 30 వా తేదీన నిర్వహిస్తున్న రైతు పండుగ ముగింపు సభను రైతులు విజయవంతం చేయాలని దమ్మపేట సొసైటీ చైర్మన్‌ఎల్లిన రఘువరావు గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతు పండుగ సభ విజయవంతం కోరుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఋణ మాఫీ చేసిన ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్న రకాలకు బోనస్ అందిస్తుంది అన్నారు. ఈ నేపద్యాన్ని పురస్కరించుకొని బహిరంగ సభ ఈ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటున్నారన్నారు, ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఆయన వెంట సీఈఓ మరియు సిబ్బంది ఉన్నారు.

## ప్రతిభ చూపి... బహుమతి గెలిచి



*దమ్మపేట, ఏజెన్సీ, నవంబర్ 29 ప్రభాతవార్త :*
మండల పరిధిలోని నాచారం పాఠశాలలో ఆదర్శ విద్యార్థి లక్షణాలు అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. శుక్రవారం జరిగిన వ్యాసరచన పోటీలలో సీనియర్స్ విభాగంలో ప్రతిభ చూపి ప్రథమ బహుమతి జే .సృజన ,ద్వితీయ బహుమతి సిహెచ్. రమేష్, గెలుచుకున్నారు. విజేతలతో పాటు, ఆంగ్ల నిఘంటువులు వ్యాసరచనలో పాల్గొన్న అందరు విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జగపతి మాట్లాడుతూ రామకృష్ణ మిషన్ ముద్రించిన విద్యార్థులకు అనే పుస్తకాన్ని 19వ తేదీన అందించామని, విద్యార్థుల్లో పఠనాశక్తి పెంపొందించడానికి ఆదర్శ విద్యార్థి లక్షణాలు తెలుసుకొని వాటిని పాటించడానికి ఈ పుస్తకం ఉపయోగపడు తుం దన్నారు.పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు వ్యాసరచనలు పోటీలో ప్రోత్సహించిన సిహెచ్. అప్పారావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. ఉప్పల రెడ్డి, పి .సత్యనారాయణ రెడ్డి, కే .అప్పారావు, కే. ప్రభాకర్, సిహెచ్ .మోహిని, సుజాత, జ్యోతి పాల్గొన్నారు.

### ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోండి

# అధికారులను ఆదేశించిన సంస్థల అదనపు కలెక్టర్

కారేపల్లి నవంబర్ 29 ప్రభాత వార్త

తుపాను నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ సూచించారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. సంబంధించిన. రికార్డులను తనిఖీ చేశారు. కొనుగోలుకు సంబంధించిన రసీదు పుస్తకాలను పరిశీలించారు. ఇంతవరకు జరిగిన ధాన్యం కొనుగోలు, చెల్లింపులపై ఆరా తీశారు.కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకుని వచ్చిన రైతుతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రం మహిళా సంఘం బాధ్యులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ద్వారా ఎంత ఆదాయం వస్తుంది, ఆర్థిక సౌలభ్యం, రైతులకు నగదు చెల్లింపు గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ సుమారు 20 వేల క్వింటాల ధాన్యం వస్తుందని అంచనా ఉందని, క్వింటాకు



35 రూపాయల వరకు తమకు కమిషన్ వస్తుందని, అందులో సగభాగం వివో సమాఖ్యకు, 10 శాతం జిల్లా సమైక్యకు వెళుతుందని, మిగిలిన మొత్తం గ్రూప్ సభ్యుల ఆదాయంగా ఉంటుందని అదనపు కలెక్టర్ కు తెలిపారు. రైతులు విక్రయించిన ధాన్యం నగదు వెంటనే ఖాతాలలో జమ చేసే విధంగా చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రైతులందరూ ధాన్యాన్ని మీ కేంద్రానికి తీసుకు వస్తారని ఆ విధంగా పనిచేయాలని సూచించారు. మిల్లులకు సరఫరా చేసిన గోనె సంచుల నాణ్యతను పరిశీలించారు. తుపాను ప్రభావంతో జిల్లాలో కూడా వర్షాలు పడే అవకాశం ఉందని, అందువల్ల రైతులు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలూ తీసుకొని, ధాన్యం తడవకుండా చూడాలని తెలిపారు. కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పరిశీలించి తేమశాతం ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మద్దతు ధరతో పాటు అదనపు బోనస్ రైతులకు అందేలా చూడాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. గ్రామాల్లో రైతులకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేలా అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఐకెపి సిబ్బంది అదనపు కలెక్టర్ తో మాట్లాడుతూ ఇప్పటివరకు రైతుల వద్ద నుండి 1020 క్వింటాళ్ళకు పైగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మి ఏపీఎం వెంకటేశ్వర్లు ఏవో బట్టు అశోక్ పంచాయతీ కార్యదర్శి నవీన్ సీసీలు పగడాల పుష్ప అనిల్ చైతన్య తదితరులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మున్నూరు కాపు వన సమారాధన



## విజయవంతం చేయాలి

కారేపల్లి, నవంబర్ 29: ప్రభాతవార్త

సింగరేణి మండల మున్నూరు కాపు కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబడుతున్న వన సమారాధనకు ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గామిడి నరసింహారావు పటేల్,ముత్యాల సురేష్ పటేల్ లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారి ఊట్కూర్ స్టేజి సమీపంలో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న మామిడి తోటలో మన సమారాధన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం మన సమారాధన నిర్వహించనున్న మామిడి తోటను సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సంఘం నాయకులు వాకాటి సురేష్, పొట్లకాయల రమేష్,కొప్పెర రంగారావు,తేళ్ల శ్రీనివాసరావు,ఇప్ప సత్యం, పొట్లకాయల వెంకటేశ్వర్లు, నూకల నగేష్,సిద్ధంశెట్టి నాగయ్య, నూకల శ్రీధర్, కావేటి రాములు,పగడాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మాలల రాజ్యాంగ హక్కులకై పోరాటం

కారేపల్లి , నవంబర్ 29 : ప్రభాతవా

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలల రాజ్యాంగ హక్కులకై పోరాటం తప్పదని కారేపల్లి మండల మాల మహానాడు నాయకురాలు పప్పుల నిర్మల అన్నారు. శుక్రవారం కారేపల్లి లో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో మాలలు లేరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 30 లక్షల మంది తెలంగాణలో ఉన్న విషయాన్ని గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా డిసెంబర్ ఒకటో తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ మాలల సింహగర్జనకు తరలిరావాలన్నారు. మాలల ఐక్యతను ఢిల్లీ వరకు వినబడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాజ్యాంగపరంగా ఎస్సీ లో అధిక జనాభా కలిగిన మాలలకు రావలసిన రిజర్వేషన్లు వర్గీకరణతో హరించుకు పోతాయి అన్నారు. వీటన్నింటినీ ఎదుర్కోవడానికి పోరాటమే మార్గమని, రాజ్యాంగపరంగా పోరాడేందుకు ముందుకు రావాలన్నారు.

## చినరామకోటికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన తాళ్ళ చినరామకోటి జ్వరంతో బాధపడుతూ ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు తదితరులు శుక్రవారం చిన రామకోటి పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బత్తుల రాము, పోట్రు శ్రీను, రేపాకుల రామకృష్ణ, పోట్రు వెంకటేశ్వరరావు, గూడ జోజి, బీరవల్లి కృష్ణ, బీరవల్లి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# భర్తపై భార్య కత్తితో దాడి-కుటుంబ కలహాలే కారణం

వైరా, నవంబర్29,ప్రభాతవార్త:

వైరా మండలంలోని గొల్లపూడి గ్రామంలో శుక్రవారం ఉదయం భర్తపై భార్య కత్తితో దాడి చేసింది. ఈ దాడిలో భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ కలహాల నేపద్యంలోనే ఈ దాడి జరిగినట్లు తెలుస్తుంది. గొల్లపూడి గ్రామానికిచెందిన పోరాల్ల రవిపై అతని భార్య లక్ష్మీ కత్తితో దాడి చేసింది. గత సంవత్సర కాలం క్రితం వరకు రవి విద్యాశాఖలో వైరా మండలం రెబ్బవరం క్లస్టర్ సిఆర్పిగా పనిచేశారు. అయితే అతను మద్యం సేవించి విధులకు హాజరు కావడంతో అధికారులు అతనిని విధుల్లో నుంచి తొలగించారు. గత మూడు సంవత్సరాలుగా రవి, అతని భార్య లక్ష్మీ మధ్య నిరంతరం కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. ఈ నేపదనయంలో గత నెల22వ తేదీన రవి అయ్యప్ప మాలను ధరించాడు. అయితే తన ఇంటి పేరు ఉన్నవారు చనిపోవడంతో గత ఐదు రోజుల క్రితం మాల విరమణ చేశాడు. అనంతరం రవి భార్యతో నిరంతరం గొడవకు దిగుతున్నాడు. అయితే భర్త వేధింపులు తట్టుకోలేక భార్య లక్ష్మి శుక్రవారం ఉదయం రవిపై కత్తితో దాడి చేసింది. శుక్రవారం ఉదయం మద్యం సేవించిన రవి ఇంటికి వెళ్లి భార్యతో గొడవకు దిగాడు. అంతేకాకుండా భార్యపై దాడి చేయడంతో ఆ సమయంలో కోపంతో ఆమె ఇంట్లో ఉన్న కత్తితో అతనిపై దాడి చేసింది. దీంతో అతనికి తీవ్ర గాయాలతో రక్తస్రావం అయింది. వెంటనే అతనిని ఖమ్మంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న వైరా పోలీసులు వెంటనే



గొల్లపూడి గ్రామానికి వచ్చి లక్ష్మీని అదుపులోకి తీసుకున్నారు. వైరాలోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలోటీచర్‌గా పనిచేస్తున్న ఆమెను భర్త రవి అనుమానించి చిత్రహింసలకు గురి చేయడం వల్లనే తాను అతనిపై దాడి చేసినట్లు భార్య లక్ష్మీ పోలీసులకు తెలిపినట్లు తెలుస్తుంది.

## వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ



వైరా, నవంబర్29,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వరనయంలో వైరాలోని 14వ వార్డులో ఉన్న ఎస్టీ కాలనీ మండల ప్రజాపరిషత్ స్కూల్ నందు సీనియర్ సభ్యులు లయన్ మిట్టపల్లి వెంకటరమణ, మధులతల పెళ్లిరోజు సందర్భంగా ఐదో తరగతి మూడో తరగతి స్కూల్ పిల్లలకు బుక్స్, పెన్నులు ఏరేజర్స్ పెన్సిల్స్ అందించారు. అనంతరం కేక్ కట్ చేసి దంపతులను సన్మానించారు. అనంతరం అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతఊ ప్రతి లయన్ సభ్యులు తమ పెళ్లిరోజు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ దారెల్లి కోటయ్య, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, ఏపూరి రాజారావు, ఏడునూతల బుచ్చిరామారావు, స్కూల్ హెడ్ మాస్టర్ బి.పార్వతి, ఎస్‌జిటి వై.సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం అందరూ కలిసి రావాలి

ములకలపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:

రైతు సంక్షేమం కోసం నేడు అనగా శనివారం జరిగే రైతు పండుగ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని మండల వ్యవసాయ అధికారి అరుణ్‌బాబు కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు పండుగ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని అన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మండల కేంద్రం ములకలపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని కావున రైతులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వసతి గృహ విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ

ములకలపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర వసతి గృహం లోని విద్యార్థు లకు శుక్రవారం పాదరక్షలు పంపిణీ చేయడం జరిగింది. తహాశీల్దార్ గుడ్ల పుల్లారావు చేతుల మీదుగా విద్యార్థులకు పాదరక్షలు అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశనుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటారని అన్నారు. ప్రతీ ఒక్కరూ శ్రద్ధగా చదువుకొని మంచి మార్కులు సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భద్రునాయక్, వార్డెన్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యంతో కుదిరిన ఒప్పందం అంశాలు వివరించిన ఏఐటియుసి నాయకులు

*సత్తుపల్లి నవంబర్ 28 ప్రభాత్ వా ర్త*

సుధీర్గ కాలం తరువాత గురువారంజరిగిన 50వ స్ట్రక్చర్ సమావేశంలోయాజమాన్యానికి మరియు ఏఐటియుసి (గుర్తింపు సంఘం)మధ్య జరిగిన అంశాల మీద సింగరేణి యాజమాన్యంతో ఏకాభిప్రాయం కుదిరిందని ఏఐటీయూసీ నాయకులు ఈ దిగువ అంశాలను వివరించారుమైనింగ్ స్టాప్ సూపర్వైజర్స్ ట్రేడ్స్ మెన్ ఈపి ఆపరేటర్లకు మెడికల్ అండ్ ఫిట్ అయితే వారికి షూటబుల్ ఎంప్లాయిమెంట్ మీద చర్చించడం జరిగింది.ఇందులో మైనింగ్ టెక్నికల్ సూపర్వైజర్లకు మెడికల్ అన్ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయ్మెంట్ ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. ట్రేడ్స్ మేన్ లకు మరియు ఈపీ ఆపరేటర్లకు చైర్మన్ తో జరిగే వచ్చే సమావేశంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డిస్మిస్ అయిన రిలీనిగి అందర్నీ తిరిగి రిలీనిగి లుగా తీసుకోవడా నికి అంగీకరించారు. మిగతా డిస్మిస్ అయిన వారిని కమిటీ వేసిపరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను కంపెనీ నడపడానికిఅంగీకరించారు.



క్వాలిటీ/ క్వాంటిటీ పెంచదానికి మరియు కాంట్రాక్టు కార్మికులకు కూడా నేడుసదుపాయము కల్పించడానికి ఒప్పుకున్నారు. ఈపీ ఆపరేటర్లు దీది, దితీ ఖాళీలతో నిమిత్తం లేకుండా టైం బావుండు ప్రమోషన్లు ఇవ్వడానికి అంగీకరించారు. మెరిట్ స్కాలర్షిప్లను గతంలో 2000 ర్యాంక్ ఉంటే దీనిని ఎనిమిది వేల ర్యాంకు వరకు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఎస్ఆర్పి ఓసిమరియు సీఎస్పి లను సపరేట్ చేసి ఇన్సెంటివ్ ఇవ్వడానికి అంగీకరించారు. వేజ్ బోర్డు లో లేని 11 రకాల అలవెన్స్ లను పెంచుటకు అంగీకరించారు. కొత్త ఇన్సెంటివ్ ను కమిటీ వేసి పరిష్కరించడానికి అంగీకరించారు. ఎన్1 తీసివేయడానికి ఆడిటు బోర్డులో ఆమోదం తీసుకొని అమలు చేయడానికి అంగీకరించా రాణి రన్నారు మారు పేర్పు,విజిలెన్స్ కేసులు, మరియు పెండింగ్ డిపెండెంట్ కేసులు వచ్చేనెల జరిగే ది లీదీ సమావేశంలో చర్చించి పారష్కరించాడానికి అంగీకరించారు.ట్రేడ్స్ మెన్లకు జురడిక్షన్ అమలు చేయడానికి సర్కిల్ ఇస్తారు. హెల్పర్ల విషయంలో డిసెంబర్ లో జరిగే చైర్మన్ గారితో జరిగే సమావేశంలో నిర్ణయిస్తారు. . క్యాడర్ స్కీములను మూడు నెలల్లో పరిష్కరించడానికి అంగీకరించారు. డిసెంబర్ నుండి మార్చ్ వరకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ మేరకు యాజమాన్యం అంగీకరించింది అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నాయకులు సత్తుపల్లి బ్రాంచి ఉపాధ్యక్ష కార్యదర్శులు డి భీమయ్య ఎస్ సుధాకర్ సూర్య ప్రకాష్ రావు నరసింహారావు పిటి కార్యదర్శి జి నరసింహారావు వినయ్ కుమార్ వీరభద్రు కె వెంకటేశ్వర్లు మోతిలాల్ కే రవికుమార్ ఉపేంద్ర చారి బి సుధాకర్ మధు కుమార్ బాలసుబ్రమణ్యం రామ్మోహన్రావు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో స్థానికులకుఉద్యోగాలు ఇవ్వాలి

*సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో 200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన వివిధ రకాల ప్రాసెసింగ్ యూనిట్లను పరిపాలన భవనాలు ను ... ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ . రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . మెగా ఫుడ్ పార్క్ లోని పలు పరిశ్రమలను సందర్శించి. ఫుడ్ పార్క్ జోనల్ మేనేజర్ మహేశ్వర్ గారి ద్వారా ఫుడ్ పార్క్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు..బుగ్గపాడు స్థానిక ప్రజలు మరియు ఫుడ్ పార్క్ కు ఆనాడు భూములు అందించిన రైతు సోదరులు లీలితి గారికి ఫుడ్ పార్క్ లోని అధికారులు, కాంట్రాక్టర్ ల వలన కలుగు సమస్యలు గురించి ఎమ్మెల్యేడాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గార్లకి తెలియజేసారు.... అనంతరం బుగ్గపాడు ఫుడ్ పార్క్ లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ను మరియు ఫుడ్ పార్క్ లో నిర్మించిన పలు పరిశ్రమ భవనాలను ఎమ్మెల్యే దంపతులు పరిశీలించారు.. త్వరలో నూతనం గా ప్రారంభించాబోయే "డ్రై



ఫ్రూట్ " పరిశ్రమ ను పరిశీలించారు... అందుబాటులో వున్న కాంట్రాక్టర్ కు నాణ్యత, పనులు, సెక్యూరిటీ గురించి పలు సూచనలు తెలియజేసారు... ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు మరియు ।గి శాఖ మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు గార్ల ఆధ్వర్యంలో బుగ్గపాడు ఫుడ్ పార్క్ అభివృద్ధి కీ, నూతన పరిశ్రమల ఆహ్వానానికి కృషి చేస్తాము అనివారు తెలిపారు... ఫుడ్ పార్క్ లో నాన్ టెక్నికల్ ఉద్యోగాలు స్థానిక ప్రజలకు 100 ఇవ్వాలి అని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే దంపతులు తెలియజేసారు... ఫుడ్ పార్క్ అభివృద్ధి కోసం వెంటనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల , ।గి మినిస్ట్రీర్ దుద్దెళ్ళ శ్రీధర్ బాబు మరియు ఖమ్మం జిల్లా కలెక్టర్ గారి తో చర్చించి త్వరతగిన అభివృద్ధి కీ కృషి చేసి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తాము అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు తెలియజేసారు... ఫుడ్ పార్క్ లో ఇంకా భూములు అందించిన కొంతమంది రైతులకు డబ్బులు రాకపోవటం తో వాటి గురించి ప్రభుత్వం తో మరియు అధికారులు తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాము అని ఎమ్మెల్యే దంపతులు తెలియజేసారు... ఈ కార్యక్రమం లో సత్తుపల్లి తిలీది చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఎంపీడీఓ, సిహెచ్ నాగేశ్వరావుజోనల్ మేనేజర్ మహేశ్వర్, రిని శివ కుమార్,శీ। రఘు, అంగన్వాడి పీఓ కనకదుర్గకాంట్రాక్టర్ వాహబ్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, సుబ్బారెడ్డి, నరేంద్ర రెడ్డి, కిసర రాంబాబు,బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# అభివృద్ధి పనులపై కలెక్టర్ తో చర్చించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజా అవసరాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరి చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు శుక్రవారం ) ఖమ్మం కలెక్టర్ ముజ్మల్ ఖాన్ తో కలిసి చర్చించారు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే దంపతులు సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామ సింగరేణి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం పెంచాలి అని మరియు రేజర్లగ్రామ సింగరేణి భూ నిర్వాసితులకు గతం లో నష్ట పరిహారం అందని రైతులకు నష్ట పరిహారం అందించాలి అని జిల్లా కలెక్టర్ గారిని కలిసి వివరించిడం జరిగింది ..అనంతరం సీతా రామ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోతున్న యాతాలకుంట భూ నిర్వాసితులకు ఇంకా 5 కోట్ల నష్టపరిహార పెండింగ్ నిధులు గురించి మరియు సత్తుపల్లి సింగరేణి పలు సమస్యలు మరియు సత్తుపల్లి నియోజకవర్గం రైతు సోదరులు సమస్యలు గురించి మరియు కల్లూరు, సత్తుపల్లి ఖబరస్తాన్ గురించి ఖమ్మం జిల్లా కలెక్టర్ గారితో చర్చించి



ఉంచటం జరిగింది నియోజకవర్గంలో ప్రజలు అవసరమైన పలు సమస్యలు అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ కి స్వయంగా ఎమ్మెల్యే దంపతులు వివరించడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి అప్పారావు పలువురు పాల్గొన్నారు

# ఆన్‌లైన్ ప్రక్రియ 82 శాతం నమోదు: వనజ

*తల్లాడ, నవంబర్ 29, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక కుల గణన సర్వే ఆన్‌లైన్ ప్రక్రియ తల్లాడ మండలంలో 82 శాతం నమోదు చేసినట్లు తహశీల్దార్ ఏ. వనజ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 123 మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించగా 19500 గృహాలను సర్వే చేపట్టారని వెల్లడించారు. దీంతో గత వారం రోజుల నుండి 60 మందికి పైగా ఆపరేటర్లు ఆన్‌లైన్ ప్రక్రియలో



పాల్గొన్నారని ఆమె తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరకు 16 వేల కుటుంబాలకు చెందిన జాబితా ఆన్‌లైన్ పూర్తైందని శనివారం సాయంత్రం వరకు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కానుందని తెలిపారు. మండల స్థాయి అధికారులు పూర్తి సహకారం అందించారని, తద్వారా ఆన్‌లైన్ ప్రక్రియ కూడా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

*సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త*



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపూర్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయా నిర్మాణానికి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు ఆర్ఎంపి డాక్టర్ పరస రాము శ్రీమతి మానస చిరంజీవి మీనాక్షి సింధూరి కుటుంబ సభ్యులు శుక్రవారం దేవాలయానికి వచ్చి నిర్మాణం చూసి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి పంచలోహ ఆభరణాలు స్వామివారి పాదాలు నిమిత్తం 32000 రూ.లు విరాళంగా సమర్పించారు వారిని వారి కుటుంబాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ బాధ్యులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ శ్రీ ఉబ్బల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, దేవాలయ వ్యవస్థాపకులు శ్రీ రాగాల చంద్రారెడ్డి, చైర్మన్ శ్రీ సోమిశెట్టి శ్రీధర్ పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించడం జరిగింది

# తుమ్మూరు అంగన్వాడి హెల్పర్ మృతి

*సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాత వార్త*



సత్తుపల్లి మండలం తుమ్మూరు అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న నాగమణి శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందింది సమాచారం తెలుసుకున్న ప్రాజెక్ట్ అధికారిగా ఎన్ కనకదుర్గ సూపర్వైజర్ సుజాత ఆమె స్వగృహానికి వెళ్లి మాట్లాడు మృతదేహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి తెలిపారు వీరితోపాటు టీచర్లు మాధవి జయమ్మ రుక్మిణి నాగేంద్రమ్మ పద్మ తదితరులు హాజరై వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు

# మధ్యంతర భృతి ఉత్తర్వులు జారీచేయడం పట్ల కృతజ్ఞతలు

*తల్లాడ, నవంబర్ 29, ప్రభాతవార్త*



జీవో నెం. 1505 ద్వారా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా మధ్యంతర భృతి ఉత్తర్వులు జారీచేయడం పట్ల గృహ నిర్మాణ శాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జీవోకు సంబంధించి శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సీఎం సలహాదారుడు వేము నరేందర్‌రెడ్డి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం పెంపొందించడం కోసం కృషిచేయాలి

*తల్లాడ, నవంబర్ 29, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం పెంపొందించడం కోసం కృషిచేయాలని ఎంపిడిఓ ఎం.చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి ఎం. కృష్ణారావుతో కలిసి మొక్కలు నాటారు. కొంత మంది చెట్లను నరకడం ద్వారా పర్యావరణానికి ఇబ్బంది కలుగుతుందని, తద్వారా ప్రజలకు స్వచ్ఛమైన గాలి కరువై పాటు వర్షాలు పడటం లేదని గుర్తు చేశారు. అలాగే తల్లాడ మేజర్ పంచాయితీలో చెట్లను పెంచడం ద్వారా సహృద్భావ వాతావరణం తీసుకురావడం కోసం కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్, సిబ్బందిచాంద్,మల్లిక,ఎల్లయ్య పాల్గొన్నారు.

# చెరకు టన్ను మద్దతు ధర రూ.4వేలు ఇవ్వాలి

*నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:*
చెరకు టన్నుకు మద్దతు ధర రూ.4వేలు ఇవ్వాలని తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటి సభ్యుడు రచ్చ నర్సింహరావు డిమాండ్ చేసారు. శుక్రవారం అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ కోటయ్యకు చెరుకు రైతుల సమస్యల పై వారు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, రచ్చ నర్సింహరావు మాట్లాడుతూ వాతావరణంలో వచ్చిన మార్పుల వలన చెరకు పంట దిగుబడి తగ్గిపోయిందని, మరొక ప్రక్క చెరకు రికవరి శాతం కూడా తగ్గడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు చెప్పారు. చెరకు రైతులకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని వారు చెప్పారు. చెరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫ్యాక్టరీ



యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు. చెరకును ఫ్యాక్టరీకి తరలించిన 14 రోజులలో బిల్లులను పూర్తిగా రైతుల ఖాతాలలో జమ చేయాలని, 30 టన్నుల చెరకు కటింగ్ పర్మిట్‌ను ఎత్తివేయాలని వారు చెప్పారు. ప్రస్తుతం పెరిగిన చెరకు సాగు పెట్టుబడుల దృష్ట్యా ప్రస్తుతం చెల్లిస్తున్న ధరలు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని వారు అన్నారు. తమిళనాడు రాష్ట్ర తరహాలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా చెరకు రైతులకు బోనస్ చెల్లించి ఆదుకోవాలని వారు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టన్నుకు నాలుగు వేలు చొప్పున కొనగోలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎఫ్ఆర్పీ టన్ను ధర రూ.3400లుకి రాష్ట్ర ప్రభుత్వం రూ.600లు బోనస్ కల్పి ఇవ్వాలని వారు అన్నారు. ఇందుకు స్పందించిన మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ కోటయ్య చెరకు రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు తోటకూరి రాజశేఖర్, ఇంటూరి అశోక్, రాసాల కనకయ్య, యలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఘనంగా నివాళులు అర్పించిన ఏఎంసి చైర్మన్



*నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి గ్రామంకు చెందిన వైద్య,ఆరోగ్యశాఖకు చెందిన రిటైర్డ్ ఉద్యోగిని టి.పద్మావతి ఆరవ వర్ధంతి వేడుకలు శుక్రవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదా ్మవతి చిత్రపటం వద్ద నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి భర్త కందిమళ్ళ హరిబాబు, కుమారుడు కందిమళ్ళ జయంత్‌కుమార్, గ్రామ పెద్దలు కొత్త రమేష్, రేగూరి హనుమంతరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, రాయపూడి శ్రీనివాసరావు, సిరికొండ రమేష్, దోసపాటి చంద్రశేఖర్, సత్యనారాయణ, బోనగిరి రామశేషయ్య, పేరాల గాంధీ, జెర్రిపోతుల సత్యనారాయణ, గూడవల్లి రామబ్రహ్మం, జెర్రిపోతుల అంజని, కుక్కల హనుమంతరావు, రాంబాబు, రాంభాస్కర్, గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొని ఘనంగా నివాళలు అర్పించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



*నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:*
ఇటీవల రాజారామ్‌పేట గ్రామ బిఆర్ఎస్ కమిటి అధ్యక్షుడు కుండా శ్రీనివాసరావు పితృవియోగంకు గురైనారు. శ్రీనివాసరావు తండ్రిగారైన కుండా వెంకయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం రాజారామ్‌పేటగ్రామంకు వచ్చి మృతుడు కుండా వెంకయ్య చిత్రపటం వద్ద పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు వెంకయ్య కుమారుడు కుండా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, సంతాపం తెలిపారు. అలాగే, బైరవునిపల్లి గ్రామంకు చెందిన నూతన వధూవరులు బాలబోయిన రవి, ఉమారాణి దంపతులను మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, మాజీ ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, బిఆర్ఎస్ మండల నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎస్‌కే.హుస్సేన్, ఎండి వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## వరి వెదజల్లే పద్ధతి సాగుపై అవగాహన



*కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త*
మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నేరుగా విత్తే పద్ధతిలో వరి సాగు చేసే రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, భారతీయ పరిశోధన సంస్థ కీటక విభాగ టెక్నికల్ ఆఫీసర్ టి. వెంకయ్య, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మండల వ్యవసాయధికారి రూప మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, తరిగిపోతున్న భూగర్భ నీటి వనరులు, వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సమస్య, కూలీల కొరత వ్యవసాయ ఉత్పాదకాల ధరలు బాగా పెరగటం వలన వరి వ్యవసాయం గిట్టుబాటు కాక వ్యవసాయ ఖర్చును తగ్గించుటకు రైతులకు నేరుగా విత్తే వరిసాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, యంగ్ ప్రొఫెషనల్ కె. అజయ్, డ్రోన్ ఆపరేటర్ సంతోష్‌రెడ్డి, దొరవయ్య, హుస్సేన్, నాగరాజు, బాల కృష్ణ, కిరణ్, వెంకట్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



*కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త*
కల్లూరు పట్టణంలో మోదుగు వెంకటేశ్వర్లు (ట్రైసన్) ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మిత్రుడు సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షుల యెనోష్‌కుమార్ శుక్రవారం వారి నివాసగృహానికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి, పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ళూరు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్దే ధ్యేయం



*నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:*
రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నట్లు నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్ వెన్నపూసల

సీతారాములు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ మారె ్కట్ పాలకవర్గం సమావేశం మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ వ ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం అందరు కల్సి పని చేయాలని ఆయన చెప్పారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బ ందులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ పై ఎంతో నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటి బాధ్యతలను అప్పగించారని, ఆనమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి పేరు తీసుకు వచ్చే విధంగా అందరం కలిసి కట్టుగా పని చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వి.నాగేశ్వరి, స్దానిక ఎంపిడివో యం.యర్రయ్య, కూసుమంచి ఏడిఏ భూక్య సరిత, మండల ఏవో రాధ, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, ఇతర పాలకవర్గం సభ్యులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:*
జిల్లా పశుగణాభివృద్ధి సంస్ధ ఆధ్వర్యంలో శుక్రవారం బైరవునిపల్లి గ్రామం నందు జరిగిన గేదెల, ఆవు దూడల ప్రదర్శన, గర్భకోశ వ్యాధుల పశువైద్య శిభిరం విజయవంతమైంది. ఈ దూడల ప్రదర్శనలో మూడు దూడలను ఎంపిక చేసి బహుమతులను అందచేసారు. ఈ పదర్శనలో దాదాపు 69 దూడలు పాల్గొన్నాయి. దూడలు అన్నింటికి నట్టల మందును త్రాగించారు. బలవర్ధకమైన ఇంజక్షన్‌లు చేసారు. ఈ శిభిరంలో 35 పశువులను పరీక్షించి ఉచితంగా మందులు అందచేసారు. 21 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు జరిపి చికిత్సలు చేసారు. చెరువుమాధారం పశువైద్యాధికారి డాక్టర్ సాహిత్య, గోపాలమిత్ర సూపర్‌వైజర్‌లు జే.శంకరయ్య, ఎం.వెంకటేశ్వరరావు, జేవివో రామారావు, గోపాలమిత్రలు తాజ్‌పాషా,వై.వెంకటేశ్వర్లు, వై.వెంకటప్రసాదు, ఆంజనేయులు, నర్సింహరావు, నరేష్, నాగరాజు, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్పస్వామి దేవస్థానంలో మహాఅన్నదానం

*కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త*
కల్లూరు శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (అప్పయ్యస్వామి దేవస్థానం)లో శనివారం ఉదయం గం. 8.30లకు పంచామృతములతో అభిషేకం ప్రారంభిస్తున్నట్లు సురేష్ శర్మ తెలిపారు. ఉదయం గం. 9.00లకు 108 కేజీల అన్నంతో అన్నాభిషేకం ప్రారంభమవుతుందని, అనంతరం సుమారు 3 వేల మందికి మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు

# కమ్యూనిస్టు యోధుడికి కడపటి వీడ్కోలు....

## ఓటు ప్రసాద్ పాడే మోసిన కూనం నేని, భాగం

## అంతిమయాత్రకు కదిలొచ్చిన జనం

## మమత వైద్య కళాశాలకు ప్రసాద్ పార్థివ దేహం

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

కడ వరకు కమ్యూనిస్టుగా నిలిచి ఎందరికో స్ఫూర్తినిచ్చి కమ్యూనిస్టు ఉద్యమ భవిష్యత్తుపై ఆశలు రేపిన సమరసేనాని పోటు ప్రసాద్కు ఘనంగా నివాళులర్పించారు. ఆయనకు కడపటి వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి కమ్యూనిస్టు శ్రేణులు, వామపక్ష అభిమానులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు కదిలొచ్చారు. అమర్ హై పోటు ప్రసాద్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రతి హృదయం బరువెక్కింది. పోటు ప్రసాద్ తమకున్న అనుబంధాన్ని లోలోపలే గుర్తు చేసుకుంటూ కళ్లు చెమరుస్తుంటే అరుణ పతాకం చేబూని అడుగులేశారు. బుధవారం మరణించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ నుంచి ప్రారంభమైంది. ప్రజల సందర్శనార్థం పార్థివ దేహాన్ని పార్టీ కార్యాలయానికి తరలించిన నేతలు సంతాప సభ అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. పోటు ప్రసాద్ 64 సంవత్సరాల వయస్సుకు సంకేతంగా 64 అరుణపతాకాలను చేబూనిన యువ దళం ముందు నడవగా ఆ తర్వాత డప్పు దళం, పార్టీ నాయకత్వం, కుటుంబ సభ్యులు ర్యాలీగా కదిలారు. బైపాస్ రోడ్డు, ఆర్టీవో కార్యాలయం, గట్టయ్య సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటి హబ్ సెంటర్, మమత రోడ్డు మీదుగా ర్యాలీ మమత మెడికల్ కళాశాలకు చేరుకుంది. దారి పొడవునా జనం ప్రసాద్కు నివాళులర్పించారు. సమకాలిన రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటి ఖమ్మంజిల్లా రాజకీయాలలోనూ ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ యవనిక పైన తనదైన ముద్రవేసిన పోటు ప్రసాద్కు ఘనమైన వీడ్కోలు లభించింది. ఇటీవల కాలంలో ఏ రాజకీయ నేత మరణానికి జనం ఇంతగా స్పందించలేదంటే అతిశయోక్తి కాదు. విద్యార్థి ఉద్యమం నుంచి ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆయన బంధం, త్యాగాలకు చిరునామాగా మారిన ఆయన కుటుంబం వెరసి ప్రసాద్ను ఉద్యమ పదంలో ఒక వేగుచుక్కలా నిలిపింది. బరువెక్కిన హృదయాలు అమర్ హై నినాదాలతో ముందుకు సాగాయి. ప్రసాద్ కోరిక మేరకు కుటుంబ సభ్యులు ...

**ఆయన పార్థివ దేహాన్ని మమత మెడికల్ కళాశాలకు....**

అప్పగించారు. మమత వైద్య విద్యా సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ కుటుంబ సభ్యుల నుంచి అశ్రునయనాల మధ్య స్వాధీనపర్చుకున్నారు. మమత సంస్థలకు అంకురార్పణ చేసిన వారిలో పోటు ప్రసాద్ ఒకరని పోటు ప్రసాద్, పువ్వాడ ఉదయ్ కుమార్ బంధాన్ని జయశ్రీ గుర్తు చేసుకున్నారు. ఉదయ్, ప్రసాద్ అనుబంధాలకు గుర్తుగా ఉదయ్ చిత్ర పటం సాక్షిగా ప్రసాద్ పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరీక్షల కొరకు అప్పగించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా, పోటు ప్రసాద్కు అత్యంత ఆప్తులుగా ఉన్న దండి సురేష్, మహ్మద్ మోలానా, బి. అయోధ్య, జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, గోవిందరావు, పలువురు యువ నేతలు ఆయన పార్థివ దేహాన్ని మోశారు. ఈ అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ అగ్రభాగాన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ జిల్లాల సిపిఐ కార్యదర్శులు, కుమారుడు సాత్విక్, తల్లి సక్కుబాయి, సతీమణి నిర్మల, సోదరి, సోదరులు పాల్గొన్నారు.







## విద్యాభివృద్ధికి ఐటిడిఏ, ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

### -భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న బాలబాలికల విద్యా బలోపేతం కావడానికి ఐటీడీఏ విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు చేస్తున్న వివిధ రకాల ప్రణాళికలు పిల్లలకు ఎంతో ఉపకరిస్తాయని, వారి కృషి అభినందనీయమని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని రాజుపేట కాలనీలో ఉన్న గిరిజన సంక్షేమ జిపిఎస్ పాఠశాలలో ఐటీడీఏ ద్వారా రూపొందించిన ఉద్దీపకం ఇంగ్లీష్, గణితం విద్యార్థుల వర్క్‌బుక్కును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,.. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల సదుపాయాలు కల్పించిందని, దానిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం




చేసుకొని బాగా చదివి వివిధ హోదాలలో స్థిరపడిపోవాలని అన్నారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందని, గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఐటీడీఏ ద్వారా తయారుచేసిన ఇంగ్లీషు, గణితం ఉద్దీపకములు గిరిజన పిల్లలు సులభంగా వీటిలోని అంశాలను నేర్చుకోవడానికి ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఈ వర్క్ బుక్స్ ను గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, గుణకారాలు, తీసివేతలు, బాగా ఆహారాలు, వాటికి సంబంధించిన అంశాలను బొమ్మల ద్వారా రూపొందించడంతో గిరిజన పిల్లలు సులభంగా నేర్చుకోవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. అనంతరం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ మాట్లాడుతూ ... ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి పునాది నుండే పటిష్టంగా ఉండేలా ఈ ఉద్దీపకం పుస్తకముల రూపకల్పన జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే వంద రోజుల ప్రణాళిక ద్వారా రూపొందించి ఉపాధ్యాయులు విద్యార్థులకు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసుకోవడానికి అనుకూలంగా శ్రద్ధతో బోధించడానికి వంద రోజుల ప్రణాళికను వీటిలో సూచించామని, గిరిజన విద్యార్థులు పూర్తిస్థాయిలో నేర్చుకోవడం ద్వారా ప్రాథమిక స్థాయిలోనే ఇంగ్లీష్, గణిత సామర్థ్యాలను నేర్చుకోవడంలో సఫలీకృతులు అవుతారని ఆమె అన్నారు. ఈ ఉద్దీపకం పుస్తకం వలన గిరిజన విద్యార్థుల్లో విద్యకు సంబంధించిన దీపం వెలుగు నింపడానికి ఈ పుస్తకం పుట్టుకొచ్చిందని, ఈ పుస్తకం రూపకల్పనకు గణిత ఉపాధ్యాయులు ముగ్గురు, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నలుగురు, పిఎమ్ఆర్సి ఏసిఎంఓ రమణయ్య మరియు సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణలో కార్యాచరణ రూపొందించి తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ అశోక్ కుమార్, ఎంఈఓ రమా, ఎస్సిఆర్పి శ్రీదేవి, హెచ్ఎం భాష్య, వర్క్ బుక్స్ రూపకల్పన, తయారు చేసిన ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తే చర్యలు

### - మణుగూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరి

*మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్29 :*

మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుల్‌పాత్‌ను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలో పర్యటించి ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఉన్న షాపులను తొలగించారు. రోడ్డుపై అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన ప్రకటనల బోర్డులను తొలగించారు. ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఉన్న పాన్‌షాపులు, ఫాస్ట్‌ఫుడ్, కొబ్బరిబోండాల షాపులు, ఐరెన్ షాపులను తొలగించాలని యజమానులకు సూచించారు.



## శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి సేవలో ఎమ్మెల్యే దంపతులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారిని దర్శనం కొరకు గాదె మాధవరెడ్డి దంపతులు స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు,ప్రవీణ పెళ్లిరోజు సందర్భంగా ఆహ్వానించగా శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరికెల తిరుపతిరావు, చింతాటి చిట్టిబాబు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, దొడ్డిపట్ల కోటేష్, అన్నె సత్యనారాయణమూర్తి, చింతాడి రామకృష్ణ, గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**-సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం**

భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు జన్మదినం సందర్భంగా కూనవరం రోడ్డులోని సరోజిని వృద్ధాశ్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ గురుకులాన్ని పరిశీలించిన బీపీ నాయక్..

బోనకల్:ప్రభాతవార్త,,

పాఠశాలలను, గురుకులాలను తనిఖీ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వారి పిలుపుమేరకు, స్థానిక మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి పాఠశాల కళాశాల మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్. ఈ సందర్భంగా పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్ లతో పరిసర ప్రాంతాలను, సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్నపు వంటను పరిశీలించి, వంట మనుషులతో మాట్లాడి ప్రతిరోజు పాటిస్తున్న శుభ్రత పైన ఆరా తీశారు. అనంతరం పిల్లలందరితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలతో, విద్యార్థులతో



ప్రతిపక్షాలు రాజకీయం చేస్తూ పిల్లల తల్లిదండ్రులలో అభద్రతాభావం కలిగించి గందరగోళాన్ని సృష్టిస్తున్నారని అన్నారు, ఇది మంచి సంప్రదాయం కాదని హితువు పలికారు. విద్యార్థులకు గురుకులాలకు ఉపయోగపడే విధంగా డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జీలు పెంచి ప్రభుత్వం స్టూడెంట్ ఫ్రెండ్లీగా నడుచుకుంటే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని అందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు విషయాలను ప్రచారం చేస్తూ అతి పెద్ద నేరానికి పాల్పడుతున్నారు. వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత బాగున్నాయని, రక్షిత మంచినీటి విషయంలో కొంతమేరకు మెరుగైన సదుపాయాలు అందించాల్సి ఉందని, ఇదే విషయాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకెళ్లే విధంగా నివేదికలు తయారు చేస్తామని అన్నారు. అనంతరం పిల్లలతో పలు విషయాల మీద చర్చిస్తూ అధైర్య పడకుండా మధ్యాహ్న భోజనం చేయాలని, ప్రశాంతత వాతావరణంలో చదువులు కొనసాగించాలని కోరారు. మిగతా గురుకులాలను, పాఠశాలను పార్టీ నాయకులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తామని అన్నారు.

# ప్రభుత్వాలు మారిన సమస్యల పరిష్కారం కావడం లేదు..

బోనకల్. ప్రభాతవార్త,,

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని, నూతన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన తర్వాత కూడా విద్యార్థుల సంఖ్య తగ్గటం బాధాకరమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోదా వెంకట నాగమల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణమండపంలో టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభ ఆ సంఘం మండల అధ్యక్షుడు భూపతి ప్రీతం అధ్యక్షతన శుక్రవారం జరిగింది. అనంతరం జరిగిన మహాసభలో గోదా వెంకట నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానే బలోపేతం చేసి, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందిస్తామని పదే పదే చెబుతుందన్నారు. కానీ ఉపాధ్యాయులు దీర్ఘకాలకంగా ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం పరిష్కారం చేయడం లేదన్నారు. డిసెంబర్ 14, 15 తేదీలలో జిల్లా మహాసభలు సత్తుపల్లిలో జరగనున్నాయని, ఈ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన చేస్తున్న తల్లిదండ్రులు మాత్రం ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించడం బాధాకరమన్నారు. ఒకవైపు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాలు పోరాటం చేస్తుంటే, యుపిఎస్ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించడం దారుణం అన్నారు. ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొంత సానుకూలకంగా ఉందన్నారు. కెసిఆర్ ఉపాధ్యాయ సంఘాలతో ఏనాడు చర్చలు జరపలేదన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడంగానే ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి డిఏ పెంచవలసి ఉందని, కానీ ఈ ప్రభుత్వం కూడా పెంచడం లేదన్నారు. రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఏర్పాటు చేశామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తే సరేనని లేకపోతే పోరాటాలే పరిష్కారం మార్గం అన్నారు. ఈ మహాసభలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, సీనియర్ నాయకులు సద్దా బాబు, కూచిపూడి లక్ష్మణరావు, రఘునాథపాలెం మండల ప్రధాన కార్యదర్శి జి సక్రం మధిర మండల నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పరిశుభ్రతతో విద్యార్థులకు భోజనం పెట్టండి

## నాణ్యమైన వంట నూనె వినియోగించండి అదనపు కలెక్టర్

కారేపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశుభ్రతతో పెట్టాలని నాణ్యమైన వంట నూనెను వినియోగించాలని సంబంధిత సిబ్బందికి ఖమ్మం స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ పి శ్రీజ సూచించారు. మండల కేంద్రమైన కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో పాఠశాలలో స్టోర్ రూమ్ లోని వంట సామాగ్రిని పరిశీలించారు. వంటకు పామాయిల్ ఉపయోగించడంతో పామాయిల్ వాడవద్దని కంపెనీ సన్ఫ్లవర్ ఆయిల్ వాడాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు ఏ విధమైన భోజనం అందుతుంది, నాణ్యంగా ఉంటుందా, గుడ్డు, పండ్లు భోజనము అందించే ఇతర ఆహార పదార్థాలు లాంటి అంశాల గురించి విద్యార్థులను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో బాలురకి మూత్రశాలలు సరిపడా లేకపోవడంతో బహిరంగ మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందని అదనపు కలెక్టర్ దృష్టికి విద్యార్థులు తీసుకుని వెళ్లారు. ముత్రశాలలు లేకపోవడం ఏంటని విద్యాశాఖ అధికారిని అడగడంతో, ఉన్నాయి కానీ సరిపడా లేవని విద్యాశాఖ అధికారి జయరాజు తెలిపారు. అయితే వాటిని సరిగా శుభ్రం చేయడం లేదని అందుకే బయటకు వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు తెలపడంతో ఎందుకు శుభ్రం చేయడం లేదని సిబ్బంది లక్ష్మిని అడుగగా. దీంతో సిబ్బంది లక్ష్మి మాట్లాడుతూ బాలికల ముత్రశాలలు ప్రతిరోజు శుభ్రం చేస్తానని, బాలుర మూత్రశాలలు వారానికి రెండుసార్లు మాత్రమే శుభ్రం చేస్తానని



తెలపడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేస్తే కుదరదని ప్రతిరోజు శుభ్రం చేయాలని, అందుకోసం ప్రభుత్వం ప్రతినెల 8000 రూపాయలు అందజేస్తుందన్నారు. ముత్రశాలను స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడగా సదరు మూత్రశాలలు ఉపాధ్యాయులు మాత్రమే ఉపయోగిస్తారని విద్యార్థులకు అవకాశం లేదని తెలపడంతో, స్పందించిన అదనపుకలెక్టర్ బహిరంగ మూత్ర విసర్జన చేయకూడదని వాటిని విద్యార్థులు ఉపయోగించాలని తెలిపారు. సిబ్బంది లక్ష్మిని తొలగించాలని , మూత్రశాలలను ప్రతిరోజు శుభ్రం చేయించాలని ఎంఈఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సురేందర్, ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి, ఎంఈఓ జయరాజు, పంచాయతీ కార్యదర్శి నవీన్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు నష్టపరిహారం అందచేత

సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాత వార్త

పశువులు మేత కెళ్ళి విద్యుత్ తీగల బారినబడి గత ఐదు నెలల క్రితం 11 గేదలు మృత్యువాత పడ్డాయి సత్తుపల్లి మండలంలో 10 ఏంసూరు మండలంలో ఒక గేద చొప్పున విద్యుత్ బారినబడిచనిపోవడం జరిగింది ఒక్కో గేదకు 40 వేల చొప్పున విద్యుత్ శాఖ నష్టపరహారాన్ని బాధిత 11 మంది రైతులకు 4,40,000 విలువైన చెక్కులను విద్యుత్ శాఖ ఏడిఈ బిప్రసాద్ బాబు చేతుల మీదగా రైతులకు శుక్రవారం అందించారు. యాతాలకుంట గ్రామానికి చెందిన దోరేపల్లి శ్రీనుకు ఐదు గేదలు చనిపోగా రెండు లక్షల రూపాయలు, ఎల్లయ్యకి చెందిన రెండు గేదలు చనిపోగా ఈయనకు 80 వేల రూపాయలు,గంగారం గ్రామానికి చెందిన మా నీకల చెన్నారావు రూ 40 వేల రూపాయలు, ఉండవల్లి వెంకటేశ్వరరావు ఒక గేద చనిపోగా 40 వేల రూపాయలు ,బొంతు రామారావు 80000వేల రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ ౼ఉన్నారు

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

కారేపల్లి నవంబర్ 29

చెన్నం గల గడ్డ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆధ్వర్యంలో రూపొందించిన ఇంగ్లీషు గణితం ఉద్దీపకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామా నాయక్ సిబ్బంది అందజేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం మాట్లాడుతూ ఉద్దీపకము అంటే విద్యార్థుల్లో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి వెలుగునిచ్చే విధంగా విజ్ఞానాన్ని పెంపొందించడమే అన్నారు. విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యే విధంగా ఐఏఎస్ అధికారి రాహుల్ రూపొందించిన పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలు మెరుగుపరుచుకునేందుకు తమలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానం పొందేందుకు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులకు సులభరీతిలో అవగాహన చేసుకోవడంతో పాటు అనర్గళంగా భాషను అభివృద్ధి చతుర్విధ ప్రక్రియను చేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కూలీల జీవన భృతి అమలకై 2న కలెక్టరేట్ ముట్టడి




సత్తుపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వ్యవసాయ కూలీలకు జీవన భృతి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వటంజరిగింది. సంగండివిజన్ అధ్యక్షులు గంటా శ్రీనివాస్ . మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో 60 లక్షలకుపైగా వ్యవసాయ కూలీలు( వ్యవసాయం లో 55/. శాతానికి పైగా) ఉన్నారు వ్యవసాయంలో యాంత్రాల వాడకం వల్ల వీరికి ఏడాది పొడవున వ్యవసాయ పనులు దొరకడం లేదు పనిదొరికిన దినాలలలో ఆదాయం తక్కువ గానే వస్తుంది దింతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని అన్నారు. కుటుంబ పోషణ భారంగా మారి కూలి వలసల వల్ల పిల్లలకు కనీస విద్యాఅందడం మృగ్యంగా మారిందని అన్నారు. పుట్టిన పిల్లలు, 55/,శాతం మహిళల్లో రక్త హీనతతో బాధపడుతున్నారు. వైద్యం, నిత్యవసర ఖర్చులు విపరీతంగా పెరిగినాయి గ్రామాల్లో పని దొరకక పట్టణాలకు వలస వెళ్లి అడ్డా కూలీలుగా వెళ్ళినా కూడ రోజు పని దొరకడం కష్టంగా ఉందని అన్నారు. నేటి ధరలకు కుటుంబం బ్రతకాలంటే నెలకు26000/రూ" అవసరమని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రము లో కూలీలు బిక్షమెట్టుకుంటున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 వేల జీవనాభృతి అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చింది. కానీ 300 రోజులు గడుస్తున్నా ఇంకా కూలీల భృతి ఇవ్వడానికి చేతులు రావడం లేదని దుయ్య బట్టారు జీవన భృతి అమలుకై డిసెంబర్2 న చలో కలెక్టర్ ముట్టడి తరలి రావాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు రెక్కలు తప్ప ఆస్తులు లేని కూలీలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని త్వరితగతినా ఐడి కార్డులు ఇవ్వాలి. ఇతర రంగాల కార్మికులకు (బీడీ, గీత, చేనేత) ,ఇస్తున్నట్టు గా 2016/ జీవన భృతి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కే వెంకటే ష్ సున్నం కృష్ణ, సున్నం రాజారావు, కందిమల్ల ప్రసాద్ నెక్కొండ అలివేలు పాల్గొన్నారు

# వేంసూరులో గణిత ప్రతిభా పాటవ పరీక్ష.

వేంసూర్.నవంబర్ 29 ప్రభాతవార్త.

ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంసూరులో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుధాకర్ రెడ్డి పరీక్ష పత్రములను విడుదల చేశారు,మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలో నుండి తెలుగు,ఆంగ్ల మాధ్యమంలో 29 మంది విద్యార్థులు పాల్గొనగా,ఆంగ్ల మాధ్యమంలో సహస్ర జెడ్పిహెచ్ఎస్ మర్లపాడు, సిహెచ్ భాష్యశ్రీ జడ్పీహెచ్ఎస్ వేంసూరు, ఎం స్నేహ జడ్పీహెచ్ఎస్ చౌడవరం విద్యార్థినిలు ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు.మరియు తెలుగు మాధ్యమంలో జడ్పీహెచ్ఎస్ అడసర్లపాడు పాఠశాలకు చెందిన జె.శివపసాద్, బి.తిరుపతమ్మ ,పి.భవ్య ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు.ఈ కార్యక్రమంలో పి లచ్చయ్య, తిరుపతిరావు కన్వీనర్లు గా వ్యవహరించగా,ఉపాధ్యాయులు బి. కె .నర్సింహారావు, రవికుమార్ ,జయశ్రీ ,కిషోరి, రమేష్,శ్రీనివాస సుధాకర్, స్వామి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.విజేతలకు సర్టిఫికెట్లు బహుకరించారు. విజేతలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# దేశానికి ఎర్రజెండానే ప్రత్యామ్నాయం

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాకపోతే పోరాటాలకు సిద్ధం**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

కొత్తగూడెం, - (ప్రభాతవార్త): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సుజాత నగర్ మండల మహాసభలు స్థానిక వేపల గడ్డ గ్రామంలో సీతారాం ఏచూరి నగర్ గుగులోత్ ధర్మ ప్రాంగణంలో నిర్వహించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై మాట్లాడుతూ... దేశానికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం అని కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా పునాదిని విస్తరింపజేసేలా, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం లక్ష్యంగా పార్టీ నిర్మాణం పటిష్టం చేయడానికి అన్ని స్థాయిల్లో కార్యకర్తలు పని చేయాలని



అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలతో పాలన సాగిస్తున్నాయన్నారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ తదితర హిందూ మతోన్మాద శక్తులు వామపక్ష నాయకుల పైన, ప్రజాతంత్ర వాదుల పైన దాడులు చేస్తున్నారని ఈ తరుణంలో వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టే విధంగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్యారంటీల పేరుతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఇల్లు లేని పేదలందరికీ



ప్రభుత్వ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలం లేని పేదలందరికీ ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ అన్నవరపు సత్యనారాయణ, భూక్యా రమేష్ మండల కార్యదర్శి వీర్ల రమేష్ నాయకులు ముదిగొండ రాంబాబు నాగేశ్వరరావు యాసా నరేష్ వెంకటరత్నం కాటాల తిరుపతిరావు నర్రా శివరామకృష్ణ బచ్చలికూర శ్రీను చప్పిడి వెంకటేశ్వర్లు కుమారి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఒక ఉద్యమకారుని భార్యకు దక్కిన గౌరవమే చైర్ పర్సన్ పదవి

**- కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పెద్దపీట**

కొత్తగూడెం, నవంబర్ 29 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి ప్రాంతంలో ఆంధ్రా పాలకులకు ఎదురొడ్డి నిలబడిన ఒక ఉద్యమకారుని భార్యకు దక్కిన గౌరవమే చైర్ పర్సన్ పదవి అని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పెద్దపీట వేస్తుందని, కేటీఆర్ సారధ్యంలో మున్సిపాలిటీలకు మహర్దశ కల్పించారని, కేసీఆర్ తోనే బంగారు తెలంగాణ సాధ్యమని, రేవంత్ రెడ్డిది గద్దె కింద ఒక మాట.. గద్దెనెక్కినాక ఒక మాట.. ఉందని, అమలు కానీ హామీలను నమ్మి మోసపోయామని, రాబోవు కాలంలో దీక్షా దివస్ స్ఫూర్తితో మరింత ఉద్యమాలు చేపట్టాలని




మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యక్షతన దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 420 హామీలతో గద్దెనక్కిన రేవంత్ రెడ్డి కేవలం రెండే రెండు హామీలు అమలు చేసి తెలంగాణ ప్రజలనుమోసం చేశారని విమర్శించారు. ఉచిత బస్సు పెట్టి ఇంట్లో ఉన్న మహిళలను బస్సుల్లో అల్లం వెల్లుల్లి పొట్టు తీసుకోవడానికి, సరదా కబుర్లు చెప్పుకోవడానికి ఉపయోగపడేలా మార్చారని, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఉన్న పథకాలను ఎత్తేశారని అన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో నాలుగు నెలలకు కలిపి వేలల్లో వసూలు చేస్తున్నారని అన్నారు.ఉద్యమ సమయంలో ఎన్నో సందర్భాలలో ఉద్యమకారులకు భోజనాలు వండి పెట్టిన రోజులు మరచిపోలేనివని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పనితీరు తెలంగాణలో తేటతెల్లం అయ్యిందని, రాబోవు కాలం బిఆర్ఎస్ పార్టీదేనని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పెద్దపీట వేస్తుందని, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్ కానున్నారని తెలిపారు.

## కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో తెలంగాణ సాధనలో అడుగు..

**- టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ..**

కొత్తగూడెం, నవంబర్ 29 - (ప్రభాతవార్త): కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో తెలంగాణ సాధనలో అడుగులు వేశామని, సింగరేణిలో ఆంధ్రా వాళ్ల పెత్తనం భరించామని, ఉద్యమాన్ని ఉధృతం చేయాలని చూస్తున్న తరుణంలో ఆంధ్రా వాళ్ల దాడులు చేశారని, స్కాం ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని, కేసీఆర్ నాయకత్వంలోనే బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యమని టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా



అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యక్షతన దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగిగా ఉద్యమానికి వెనుక నుండి ప్రోత్సాహం ఇచ్చేవాడినని, సింగరేణి లో ఆంధ్రా వాళ్లకు మంచి పోస్టులు వెట్టిచాకిరి పనుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన వారిని ఉంచే వారని అన్నారు. సకలజనుల సమ్మెలో 38 రోజులు పాటు కార్మికులు 10మంది మాత్రమే పాల్గొనేవాళ్లమని, మమ్మల్ని చూసి హేళన చేసే వారని, అనంతరం ఇతర కార్మికులు సైతం పాల్గొని తెలంగాణ సాధనలో భాగస్వాములయ్యారని తెలిపారు. తెలంగాణ సాధనతో పాటుబంగారు భవిష్యత్తు నిర్మించుకున్నామని, మాటల గారడీతో పాలన చేపట్టిన కాంగ్రెస్ స్కాంలు, దందాలు చందాలకు మారుపేరుగా నిలిచిందని, మళ్లీ కేసీఆర్ సిఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని కాపు కృష్ణ పేర్కొన్నారు.

## విద్యాశాఖ నిర్ణయం పట్ల హర్షం : ప్రముఖ విద్యావేత్త ఎల్లయ్య రెడ్డి

పాల్వంచ టౌన్, నవంబర్ 29 - (ప్రభాతవార్త): పదవ తరగతి పరీక్షా విధానములో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి రద్దు చేయడం పట్ల స్థానిక ప్రముఖ విద్యావేత్త, యస్.వి ట్యూటోరియల్స్ కరస్పాండెంట్ పి. ఎల్లయ్య రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ప్రతిభ



కలిగినటువంటి విద్యార్థులకు మరియు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ విధానం వలన విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ఆయన భావించారు. ఇందుకుగాను విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలిపారు

## ఇందిరా మహిళా శక్తి యూనిట్లు లాభసాటిగా నడిచేలా చర్యలు



కామేపల్లి, నవంబర్ 29 (ప్రభాతవార్త): స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ కామేపల్లి మండలంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని ముచ్చర్ల,కొత్తలింగాల



గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసిన నూడుల్స్ తయారీ, ఫౌల్ట్రీ, పండ్లకు సంబంధించిన యూనిట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద గ్రామాలలో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా తయారు చేసే నూడుల్స్, ఫౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కట్ట సురేంద్రబాబు, సీసీలు కటికోల వీరభద్రం, ఇనపనూరి ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో జాన్‌పాడు సైదులు దర్గా ప్రారంభం



కామేపల్లి, నవంబర్ 29 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం ముచ్చర్ల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ ప్రక్కన నూతనంగా నిర్మించిన జాన్‌పాడ్ సైదులు దర్గాను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం సంబంధిత దర్గా కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, నాయకులు గాదె రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిరిపురం రవి, కోలా వెంకటేశ్వర్లు, గాడిపల్లి సైదులు, గాడిపెల్లి నర్సయ్య, శంసు, దస్తగిరి పాల్గొన్నారు.

## నేడు కొత్త లింగాలలో యునైటెడ్ గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు

కామేపల్లి, నవంబర్ 29 (ప్రభాతవార్త): కొత్తలింగాల గ్రామంలో సీఎస్ఐ సెంట్ జాన్స్ చర్చిలో శనివారం సాయంత్రం 6గంటలకు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సీఎస్ఐ సెయింట్ జాన్స్ సంఘ సభ్యులు, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు దారా నవీన్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తల్లారి సామ్యేల్ శుక్రవారం తెలిపారు. యునైటెడ్ గ్రాండ్ సెమీ క్రిస్మస్ 2024 వేడుకలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రైతు కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, కామేపల్లి పాస్టేట్ చైర్మన్ వి.ప్రతాప్, పాస్టేట్ కార్యదర్శి అంతోటి అచ్చయ్య, కొత్తగూడెం సెక్షన్ ఆఫీసర్ దారా సులోచన రాజారత్నం తదితరులు పాల్గొంటారని తెలిపారు. ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ వి.శామ్యేల్‌రాజ్ కూడా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, సంఘ సభ్యులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళ కమాండర్ పూనెం రమేష్ అరెస్ట్



*గుండాల, ప్రభాతవార్త:*

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ కమాండర్ పూనెం రమేష్ అలియాస్ రమేష్ అలియాస్ బాబు అలియాస్ వినోద్ ను అరెస్టు చేసినట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్ర భాను తెలిపారు. శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2013 నుంచి సీపీఐ ఎంఎల్న్యూడెమోక్రసీ అజ్ఞాత దళంలో తిరుగుతూ మండలంలోని వ్యాపారస్తులు, ఫారెస్ట్ ఆఫీసర్లను బెదిరించిన ఘటనలో పలు కేసులు నమోదు అవ్వగా గురువారం ఇల్లెందు మండలంలోని ఎల్లాపురం గ్రామంలో ఓ ఇంట్లో విశ్రాంతి తీసుకున్నట్లు సమాచారం మేరకు కొమరారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇతనిపై ఇల్లెందు సబ్ డివిజన్ లో 6 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. అజ్ఞాతంలో పనిచేస్తున్న దళ సభ్యులు, నాయకులు స్వచ్ఛందంగా తమంతట తాముగా జనజీవన స్రవంతిలో కలవాలని, ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ నుండి విజ్ఞప్తి చేస్తుమన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అమాయకపు ఆదివాసి ప్రజలు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అజ్ఞాత దళ నాయకులమని చెప్పి డబ్బులు వసూలు చేసిన, బెదిరించిన పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో గుండాల సీ ఐ రవీందర్, కొమరారం ఎస్సై సోమేశ్వర్లు పాల్గొన్నారు

## రాజధానిలో సత్తా చాటిన భద్రాద్రి జట్టు

### - నిర్ణీత ఓవర్లలో లక్ష్యాన్ని సాధించి గెలిచిన క్రీడాకారులు

### - అభినందించిన ప్రముఖ క్రికెటర్ ఎంఎస్కే ప్రసాద్



*కొత్తగూడెం, నవంబర్ 29 - ప్రభాతవార్త:*

పోటీ ఎక్కడైనా కానీ... ఏ మైదానంలో ఉన్నా కానీ.. గెలుపే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ టీం శిక్షణ పొందుతూ ఆ దిశగా విజయాలు సాధిస్తోంది. అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఆట ఎక్కడైనా సరే ఆడి మనోళ్ల సత్తా ఏంటో చూపిస్తున్నారు. కోచ్ నిరంజన్ వద్ద మంచి తర్ఫీదు పొందుతూ క్రికెట్ క్రీడలో మంచి మెళకువలు నేర్చుకుంటూ ఏజెన్సీ జిల్లా సత్తా ఏంటో తమ బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ద్వారా ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూపిస్తున్నారు. మారుమూల ఏజెన్సీ జిల్లా నుంచి వచ్చిన ఆట గాళ్ల సత్తా ఏంటో ఇప్పటికే అన్ని జిల్లాల జట్లకు తెలిసిపోయింది. ఎక్కడ క్రికెట్ టోర్నమెంట్లు జరిగినా కానీ ఖచ్చితంగా భద్రాద్రి జట్టు పాల్గొని విజయం సాధించడం మనోళ్ల వంతు అయింది. క్రికెట్ ఆటను అవలీలగా ఆడుతూ ప్రత్యర్థి జట్టు నిర్దేశించిన పరుగులను నిర్ణీత ఓవర్లలో తీసి తమ బ్యాటింగ్ పవర్ ఏంటో చూపిస్తున్నారు.

హైదరాబాద్ ఎంఎస్కే గ్రౌండ్ ఆధ్వర్యంలో జరిగిన జరిగిన క్రికెట్ మ్యాచ్లో భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ టీం పాల్గొంది. మొదటి మ్యాచ్లో ఎంఎస్కే టీమ్ బ్యాటింగ్ చేయగా 164 పరుగులు చేసింది. నిర్ణీత ఓవర్లలో భద్రాద్రి జట్టు 167 పరుగులు చేయగా, భద్రాద్రి జట్టులో జై గణేష్ రెడ్డి 32 బంతులకు 52 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. అదే విధంగా బౌలింగ్లో కూడా మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ కొట్టి ప్రతిభ చాటారు. ప్రత్యర్థి జట్టు జీవైఎస్ టీంలో అంతర్వ నారాయే 42 పరుగులు చేశాడు. అదే విధంగా రెండో మ్యాచ్లో మొదటిగా బ్యాటింగ్ చేసిన జీవైఎస్ టీం 15 ఓవర్లకు ఏడు వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన భదాద్రి జట్టు 8.2 ఓటర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఇందులో భూషణ్ 17 బంతులకు 41 పరుగులు చేశాడు. సాయి సాకేత్ 27 పరుగులు చేశారు. విజయం సాధించి భద్రాద్రి జట్టును, కోచ్ నిరంజన్లను ఎంఎస్కే ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారుల ప్రతిభను ఆయన మెచ్చుకున్నారు. ఈ జట్టుకు కీపింగ్ చేసిన అక్షిత వేములను ఎంఎస్కే ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

## పండితాపురం లో వైభవంగా అయ్యప్ప భక్తుల ఇరుముడి



*కామేపల్లి, నవంబర్ 29 ప్రభా తవార్త :*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని శ్రీ శిరిడి సాయిబాబామందిరంలో అయ్యప్ప భక్తుల ఇరుముడి ఉత్సవం అత్యంత వైభవంగా శుక్రవారం నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు దీక్ష ముగించుకొని శబరిమలైకి తరలి వెళుతున్న నేపథ్యంలో గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి ఉత్సవం ను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఆలయంలో పూజలు నిర్వహించి ఇరుము డులతో శబరిమలై కి తరలి వెళుతున్న అయ్యప్ప భక్తులకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యం లో గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు బానోత్ నరసింహనాయక్, శీలం పుల్లయ్య, మేకల మల్లికార్జున్, పాటిబండ్ల ప్రసాద్, మేకల మహేష్ బాబు, బి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించండి



సిడి ఎం ఏ టికే శ్రీదేవి

రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు..

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

డిసెంబర్ 3న అర్బన్ డే వేడుకలు

నిర్వహించాలని ఆదేశం

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి డి ఎం ఏ)టికే శ్రీదేవి రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృష్ట్యా డిసెంబర్ 3న మునిసిపాలిటీ లలో అర్బన్ డే వేడుకలను సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని క్యాంప్ కార్యాలయం నుండి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని నగరం లో అర్బన్ డే సందర్భం గా చేపట్టనున్న కార్యక్రమాలను సి డి ఎం ఏ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్బన్ డే సందర్భం గా బల్దియా వ్యాప్తంగా ఉన్న కలెక్టరేట్ భవనాలు సర్కిల్ కార్యాలయాలు కుడా కార్యాలయం బల్దియా ప్రధాన కార్యాలయం సర్కిల్ కార్యాలయాలు కోర్టు భవనాలను జంక్షన్ లలో విద్యుద్దీకరణ, 2కే రన్ నిర్వహణ తో పాటు ఎస్ హెచ్ జీ మహిళలకు స్వయం ఉపాధి అందజేయడానికి ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను బల్దియా ప్రధాన కార్యాలయం, ఎనుమాముల మార్కెట్, సికేఎం హాస్పిటల్ ప్రాంతాలలో ప్రారంభిస్తామని, ఇప్పటికే పూర్తయిన వివిధ అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రారంభిస్తామని, పారిశుద్య కార్మికులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందజేయడంతో పాటు పిపిఈ కిట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న వ్యాపార వేత్తలను (ఎంటర్ ప్రెన్యూర్) ఉత్తమ సేవలు అందించిన పీహెచ్ సిబ్బందిని శాలువాతో సత్కరిస్తామని, బ్యాంక్ లింకేజీ లను అందించడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మెప్మా విభాగానికి చెందిన సిబ్బందికి సన్మానిస్తామని అన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గణేష్, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈ ఈ లు మహేందర్, సంతోష్ బాబు, డి ఎం సి లు రజిత రాణి రేణుక తదితరులు పాల్గొన్నారు

# ఎంజిఎంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

ఎంజీఎం ఆసుపత్రి ఆవరణ లో అభివృద్ధి పనుల పరిశీలన

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** వరంగల్ నగరంలోని ఎంజిఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎం జి ఎం ఆసుపత్రి ఆవరణ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతం గా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణ లో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గది తోపాటు రోగుల అవసరార్థం నిర్మించిన టాయ్ లెట్ల ను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డయాలసిస్ విభాగంలో నీటి కొరత వల్ల డయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్ వెల్ తో పాటు పైప్ లైన్ వేయించడం జరిగిందని ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే డయాలసిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరిండెంట్ డా.కిషోర్ కుమార్, ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్, శశి, డి ఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.



# తెలంగాణ ఆత్మగౌరవ పోరాటమే కేసీఆర్ దీక్ష దివస్





గులాబీ మాయమైన వరంగల్ తూర్పు నియోజకవర్గం

నన్నపునేని నరేందర్ అధ్యక్షతన ఘనంగా దీక్ష దివస్ సంబురాలు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేసీఆర్ ఉద్యమ చరిత్ర ఏవి.. భారీ కటౌట్

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష కు 15 ఏళ్లు నిండిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నాని గార్డెన్స్ లో ఉద్యమ నేత మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధ్యక్షతన దీక్ష దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటగా కెసిఆర్ భారీ కటౌట్ కు పాలాభిషేకంతో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి నకళాకారుల ధూంధాం, కేసీఆర్ జీవిత చరిత్ర ఏవి అతిధుల ప్రసంగాలతో సమావేశం ప్రాంగణం దద్దరిల్లింది. దీక్ష దివస్ సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించి తెలంగాణ తల్లికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ దీక్షదివస్ కార్యక్రమానికి వరంగల్ ఇంచార్జ్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ముఖ్య అతిధిగా అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ మంత్రి దయకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఉద్యమ నేత నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణ జాతిపితగా నిలిచి తెలంగాణ ప్రజలను ఏకం చేసి వారి ఆకాంక్షను సఫలం చేయడం తో పాటు దేశంలోని అన్ని పార్టీలను ఒక తాటికి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడు కెసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు, సీనియర్ నేతలు, ముఖ్య నాయకుల తో పాటు పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు తరలివచ్చారు.

# దళిత విద్యార్థినికి వ్యాక్ ఫౌండేషన్ చేయూత

ఆర్థిక సాయం అందించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** వరంగల్ నగరంలోని 12వ డివిజన్ ఎంహెచ్ నగర్ కు చెందిన జన్ను సత్యరాజ్ కుమార్తె జన్ను సబిత మెడికల్ సీటు సాధించిన తాను పేద కుటుంబం కావడంతో పుస్తకాల కొనుగోలు కోసం ఇబ్బందులు పడుతున్న క్రమంలో వ్యాక్ ఫౌండేషన్ వారు సమాచారం తెలుసుకొని వ్యాక్ ఫౌండేషన్ సెక్రటరీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వ్యాక్ ఫౌండేషన్ ద్వారా 8వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ తమ వంతు ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ ద్వారా అందిస్తామని, మంచి ఉన్నతమైన ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు పేరు నిలబెట్టాలని విద్యార్థినికి ధైర్యాన్ని అందించడం జరిగింది. అనంతరం డాక్టర్ వన్నాల వెంకటరమణ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 700 పైచిలుకు కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటికి ఆపరేషన్ల కూడా చేయించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా తల్లిదండ్రులు కోల్పోయిన అనాధ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.



# రోటరీ నిధులతో నాగినేని ప్రోలు రెడ్డిపాలెం ఊర చెరువు అభివృద్ధి

*బూర్గంపహాడ్ ,నవంబర్ 29,ప్రభాతవార్త:*




బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామంలోని ఊర చెరువును రూ.30లక్షలతో అభివృద్ధి చేసేందుకు వివిధ రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ల నుండి, రోటరీ ఫౌండేషన్ నుండి నిధులను సమకూర్చుకోవడం జరిగింది. ప్రస్తుతం ఉన్న ఊర చెరువుకు మూడు వైపులా కట్టను పెంచి ప్రస్తుతం సాగు చేసుకుంటున్న రైతులకు ఆయకట్టు పెంచడం, మినీ ట్యాంక్ బండ్ను తలపించేలా సుందరీకరణ చేయడం ద్వారా ఊర చెరువు ను అభివృద్ధి పరచాలని అనుకున్నామని, అభివృద్ధి పనులకు అంతరాయం కలగకుండా ప్రభుత్వ సహకారం అందించాలని రోటరీ ఫౌండేషన్ నుండి నిధులు సిద్ధంగా ఉన్నాయని బూసిరెడ్డి శంకర్ రెడ్డి అన్నారు. కాగ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బూర్గంపాడు తహసీల్దార్ ముజాహిద్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు సంయుక్తంగా నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని ఊర చెరువును పరిశీలించి జాయిట సర్వే చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ ఊర చెరువు 13ఎకరాల 30 కుంటల స్థలం పూర్తిగా ప్రభుత్వ స్థలమని రెవిన్యూ శాఖకు ఇరిగేషన్ శాఖకు ఈ స్థలంపై ఎటువంటి అభ్యంతరం లేదని తహసీల్దార్ తెలిపారు. గ్రామ పంచాయితీ నుండి గ్రామ సభ ద్వారా తీర్మానం చేసి పనులు మొదలు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ముత్తయ్య ఇరిగేషన్ డిపార్ట్మెంట్ఈ ఈ, ఎంపీ ఓ సునీల్ శర్మ పంచాయతీ కార్యదర్శి బాలయ్య గ్రామస్తులు సు రెడ్డి సం దారెడ్డి , కుందూరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి కృషిచెయ్యాలి కొడాలి శ్రీనివాసన్

*చర్ల, ప్రభాతవార్త నవంబర్29:*

తెలంగాణా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషిచెయ్యాలని టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాసన్ అన్నారు.శుక్రవారం చర్లలోని టిడిపి సీనియర్ నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు నివాసంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కి పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా అడుగులు పడుతున్నాయని ఎన్నికల సమయంలో టిడిపి జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తాయని అన్నారు.పార్టీ సభ్యత్వం లేని గతంలో పార్టీ సభ్యత్వం ఉన్నవారు కూడా సభ్యత్వం తీసుకోవాలని అన్నారు.తొలి సభ్యత్వాన్ని కొత్తపల్లి రామాంజనేయులకు అందించారు.సభ్యత్వం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోనేరు రాము టిడిపి మండల అధ్యక్షుడు యడారి సత్యనారాయణ నల్లూరి మురళీ ఎడ్ల సత్తిబాబు తేగడ బాబి చారీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఐఎన్టియుసి సమావేశం

*కోల్ బెల్ట్ , నవంబర్ 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ .తీ.జనక్ ప్రసాద్ హాజరుకానునట్లు తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా కి నూతనంగా ఎన్నికైన ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి , బ్రాంచ్ కమిటీ ని భూపాలపల్లి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డికీ పరిచయ కార్యక్రమం మరియు సింగరేణి సంస్థ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ నాయకులు , పిట్ కమిటీ నాయకులు, అన్ని గనుల వివిధ కమిటీ నాయకులు ,మరియు యువ నాయకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఐటీసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీసీ ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య గల వయస్సు ఉండి ఎస్ఎస్‌సీ ,ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు తమ విద్యార్హతలతో పాటు ధృవపత్రాలు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకుని సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించిన సివిల్‌సప్లై అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా సివిల్‌సప్లై అధికారిణి రుక్మిణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు వినియోగించిన బియ్యం, మిగిలిన స్టాక్‌ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు వినియోగిస్తున్న భోజన శాల, మంచినీటి సరఫరాను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావుకు సూచించారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రత్నకుమారి, స్టాఫ్ సెక్రటరి చిలకమద్ది శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కేజియ, ఉపాధ్యాయుడు విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దీపకము వర్క్‌బుక్స్ అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా విద్యార్థులకు రూపొందించిన ఉద్దీపకము వర్క్‌బుక్స్‌లను విద్యార్థులకు అందజేశారు. దుమ్ముగూడెం మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య చేతులమీదుగా 3,4,5వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఉద్దీపకము పుస్తకాలను పర్ణశాల పంచాయతీ పరిధిలోని జీపీఎస్ మునలిమడుగు పాఠశాలలో అందించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల ఇంచార్జ్ హెచ్.ఎం ఏ.జే.ప్రభాకర్, పాఠశాల హెచ్.ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



ఐటీసీ పీఎస్పీడీలోని బి.ఆర్.టి.యు యూనియన్ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం కూనవరం రోడ్డులో గల సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ...తన పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఈ వృద్ధాశ్రమంకు తన వంతు సహకారం అందచేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షేక్ అజీమ్, వెంకటేశ్వర్లు, గోపి బాలిరెడ్డి, గోపాల్, సతీష్, పోటు నరసింహారావు, రాజశేఖర్ రెడ్డి, కొండారెడ్డి, వేణు, దుర్గేష్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బందును జయప్రదం చేయండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




'భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని పట్టణ నాయకుడు కొప్పుల రవీందర్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ .. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. పాఠశాల సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయిన, రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయని, నాణ్యత లేని భోజనం వల్ల ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు రోజురోజుకీ పిట్టల్ల రాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళు ఉండి కూడా చూడలేనట్లుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి విద్యాశాఖమంత్రి లేకుండానే ఒక్క సంవత్సరం గడిచిపోతుందని, ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయిందని, అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని తెలియజేశారు. తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు,గురుకులాలు, కెజిబివిలపై రివ్యూ చేసి , సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కావున పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలన్నీ స్వచ్ఛందంగా బందును జయప్రదం చేయాలని కోరారు.

## కన్నులవిందుగా వీరభద్రుని వార్షిక కళ్యాణం

### -స్వామి వారి సేవలో హాజరైన భక్త జన సందోహం

చర్ల, ప్రభాతవార్త :

నాలుగు శతాబ్దాల ఘన చరిత్రకు నిలయంగా.. సరిహద్దు రాష్ట్రాల భక్తులకు కొలిచిన బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ వార్షిక కల్యాణోత్సవం వేడుకగా జరిగింది. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఆలయ వార్షిక కల్యాణం, భారీ అన్న ప్రసాద కార్యక్రమాలకు భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు యలమందల శ్రవణ్ కుమార్, యలమందల భానుప్రకాశ్‌లు భద్రకాళీ, వీరభద్రస్వామి వార్ల కల్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, భక్త జనకోటి సహకారంతో మద్ది రామయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు, వంశస్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కళ్యాణమూర్తుల గ్రామోత్సవం నిర్వహించి, రాత్రి వేళ పాగోళ్లు, నారసాల సంబురం నిర్వహించారు. అబ్బురపరిచేలా సాగిన నారసాల సంబురంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమందల ప్రతాప్, వీరభద్రస్వామి, గ్రామస్తులు మద్ది భాస్కర్ రెడ్డి, మద్ది సత్యనారాయణ రెడ్డి, కంద్రపు వెంకటరెడ్డి, పొన్నపు సత్యనారాయణ రెడ్డి, యలమందల జగదీష్, చింతల రాంబాబు, బండి బాబి, చింతల వెంకటేశ్వర్లు, బోరా పెద్దిరెడ్డి, పొన్నపు సంతోష్‌రెడ్డి, పాగా కి షోర్ సహా పలువురు పాల్గొన్నారు.

## మండలంలో ఆకస్మికంగా పర్యటించిన డీఈవో

చర్ల, ప్రభాతవార్త :

జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి చర్ల మండలంలో శుక్రవారం ఆకస్మిక పర్యటన చేశారు. ముందుగా చర్ల కేజీబీవీ పాఠశాల హాస్టల్‌ను పూర్తి స్థాయిలో తనిఖీ చేశారు. వంటశాల స్టోర్ రూమ్ కుకింగ్ ప్రాసెస్ ను సమగ్రంగా పరిశీలన చేసి తగు సూచనలు చేశారు. అనంతరం రాజనగర్ క్రాంతి పురం గ్రామంలో బడి ఈడు పిల్లలను కలిసి గ్రామస్తులు నుండి పాఠశాల ఆవశ్యకతను అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరిస్తానని వారికి తెలియజేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సుబ్బంపేట ను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.

## రోటరీ నిధులతో నాగినేని ప్రోలు రెడ్డిపాలెం ఊర చెరువు అభివృద్ధి

బూర్గంపహాడ్ ,నవంబర్ 29,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామంలోని ఊర చెరువును రూ.30లక్షలతో అభివృద్ధి చేసేందుకు వివిధ రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ల నుండి, రోటరీ ఫౌండేషన్ నుండి నిధులను సమకూర్చుకోవడం జరిగింది. ప్రస్తుతం ఉన్న ఊర చెరువుకు మూడు వైపులా కట్టను పెంచి ప్రస్తుతం సాగు చేసుకుంటున్న రైతులకు ఆయకట్టు పెంచడం, మినీ ట్యాంక్ బండ్ను తలపించేలా సుందరీకరణ చేయడం ద్వారా ఊర చెరువు ను అభివృద్ధి పరచాలని అనుకున్నామని, అభివృద్ధి పనులకు అంతరాయం కలగకుండా ప్రభుత్వ సహకారం అందించాలని రోటరీ ఫౌండేషన్ నుండి నిధులు సిద్ధంగా ఉన్నాయని బూసిరెడ్డి శంకర్ రెడ్డి అన్నారు. కాగ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బూర్గంపాడు తహసీల్దార్ ముజాహిద్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు సంయుక్తంగా నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని ఊర చెరువును పరిశీలించి జాయిట సర్వే చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ ఊర చెరువు 13ఎకరాల 30 కుంటల స్థలం పూర్తిగా ప్రభుత్వ స్థలమని రెవిన్యూ శాఖకు ఇరిగేషన్ శాఖకు ఈ స్థలంపై ఎటువంటి అభ్యంతరం లేదని తహసీల్దార్ తెలిపారు. గ్రామ పంచాయితీ నుండి గ్రామ సభ ద్వారా తీర్మానం చేసి పనులు మొదలు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ముత్తయ్య ఇరిగేషన్ డిపార్ట్మెంట్ఈ ఈ, ఎంపీ ఓ సునీల్ శర్మ పంచాయతీ కార్యదర్శి బాలయ్య గ్రామస్తులు సు రెడ్డి సం దారెడ్డి , కుందూరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతానికి కృషిచెయ్యాలి కొడాలి శ్రీనివాసన్

చర్ల, ప్రభాతవార్త నవంబర్29:

తెలంగాణా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషిచెయ్యాలని టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాసన్ అన్నారు. శుక్రవారం చర్లలోని టిడిపి సీనియర్ నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు నివాసంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కి పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా అడుగులు పడుతున్నాయని ఎన్నికల సమయంలో టిడిపి జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తాయని అన్నారు. పార్టీ సభ్యత్వం లేని గతంలో పార్టీ సభ్యత్వం ఉన్నవారు కూడా సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. తొలి సభ్యత్వాన్ని కొత్తపల్లి రామాంజనేయులకు అందించారు. సభ్యత్వం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోనేరు రాము టిడిపి మండల అధ్యక్షుడు యడారి సత్యనారాయణ నల్లూరి మురళీ ఎడ్ల సత్తిబాబు తేగడ బాబి చారీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐఎన్టియుసి సమావేశం

కోల్ బెల్ట్ , నవంబర్ 29, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఐఎన్టియూసీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ .తీ.జనక్ ప్రసాద్ హాజరుకానునట్లు తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా కి నూతనంగా ఎన్నికైన ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి , బ్రాంచ్ కమిటీ ని భూపాలపల్లి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డికి పరిచయ కార్యక్రమం మరియు సింగరేణి సంస్థ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ నాయకులు , పిట్ కమిటీ నాయకులు, అన్ని గనుల వివిధ కమిటీ నాయకులు ,మరియు యువ నాయకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.